


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

90 వసంతాల నవయువకుడు రస్కిన్ బాండ్

నేటి నుంచి టెట్ పరీక్షలు

హరిత నిర్మాణాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

వార్తలు లోపలిపేజీల్లో

సోమవారం | 20-05-2024 | హైదరాబాద్ | సంపుటి 26, సంచిక: 330 | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00




## నికోబార్ దీవులను తాకిన 'నైరుతి'

### మే 31 నాటికి కేరళలోకి ప్రవేశించనున్న రుతుపవనాలు..

**న్యూఢిల్లీ :** భారతదేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు ఆదివారం దేశంలోని దక్షిణ ప్రాంతమైన నికోబార్ దీవులను తాకినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఈ సీజన్‌లో వర్షాలు సాధారణం కంటే ఎక్కువగానే కురుస్తాయని ఐఎండి పేర్కొన్న విషయం విదితమే. లా నిని కారణంగా ఏర్పడిన పరిస్థితులతో పసిఫిక్ సముద్రం చల్లబడటం వల్ల ఈ ఏడాది మంచి వర్షాలు కురిస్తాయని తెలిపింది. ఈ క్రమంలోనే నైరుతి రుతుపవనాలు నికోబార్ దీవులకు చేరుకున్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతం, తరువాయి 2లో

## కేబినెట్ భేటీకి షరతులతో 'ఇసి గ్రీన్‌సిగ్నల్'

● నేడు మంత్రివర్గ సమావేశం ● రైతు రుణమాఫీ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంశాలపై చర్చించవద్దని ఇసి సూచన ● ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులెవరినీ సమావేశానికి ఆహ్వానించవద్దని ఆదేశం




ప్రజాపక్షం / హైదరాబాద్

కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతివ్వడంతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం అత్యవసర నోట్ జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ (ఇసి) షరతులతో కూడిన అనుమతి ఆదివారం ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4లోపు చేయాల్సిన అత్యవసర విషయాలు, నిర్ణీత గడువులోగా అమలు తరువాయి 2లో

# ఎల్లో అలర్ట్

బలహీనపడిన ఉపరితల ఆవర్తనం

రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు

మరో మూడు రోజులు కూడా...

వికారాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి




ప్రజాపక్షం/హైదరాబాద్


రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల ఐకెపి మార్కెట్లలో ధాన్యం తడుస్తుండగా, మామిడికాయలు నేలరాలాయి. తాజాగా ఆదివారంనాడు పిడుగు పడి ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో జరిగాయి. జిల్లాలో రెండు చోట్ల పిడుగులు పడిన ఘటనలో ముగ్గురు మరణించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు యాలా మండలం జంటుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, లక్ష్మణప్పగా గుర్తించారు. మరొకరు ఇదే మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన వెంకప్ప మృతి చెందారు. కాగా రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు కొనసాగిన ఉపరితల ఆవర్తనం బలహీనపడిందన్నారు. దీనితో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని, మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశామన్నారు. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. ఈ నెల 20న, తరువాయి 2లో

# 6 రాష్ట్రాలు, 2 యుటిలు

### 49 నియోజకవర్గాల్లో నేడు ఐదవ విడత పోలింగ్

### 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఇవిఎంలలో నిక్షిప్తం చేయనున్న ఓటర్లు

### బరిలో ప్రతిపక్షాలకు చెందిన ప్రముఖ నేతలు, కేంద్రమంత్రులు





**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఐదో విడతలో ఉత్తర్‌ప్రదేశ్‌లో 14 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలో 13, బీహార్‌లో 5, జమ్ము కశ్మీర్, లఢఖ్‌లో చెరొకటి, జార్ఖండ్ 3, ఒడిశా 5, బంగాల్‌లో 7 లోక్‌సభ స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఇవిఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. ఐదో విడతలో పలువురు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిజెపి అగ్ర నాయకులు రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీయూష్ గోయల్, ఎల్‌జెపి అధినేత చిరాగ్ పాసవాన్ సహా పలువురు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్నారు. 1999 నుంచి అక్కడ హస్తం పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. 2004 నుంచి 2024 వరకూ రాయ్‌బరేలీ నుంచి ప్రాతినిధ్యం వహించిన సోనియాగాంధీ ఈసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఫలితంగా ఆ స్థానంలో ఆమె కుమారుడు రాహుల్ పోటీకి దిగారు. వయనాడ్ సిట్టింగ్ ఎంపి అయిన రాహుల్ అక్కడి నుంచి రెండోసారి బరిలో ఉన్నారు. బిజెపి సీనియర్ నేత, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో విజయభేరి మోగించారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రవిదాస్ మెహ్రోత్రా రాజ్‌నాథ్‌తో తలపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మరో కంచుకోట అయిన అమేథీని 2019 ఎన్నికల్లో బద్ధలుకొట్టిన తరువాయి 2లో




## పాల్ కోసం పోలీసుల గాలింపు..

### ఎపి, తెలంగాణలో కేసులు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఎంఎల్ఎ, ఎంపి టికెట్లు ఇప్పిస్తానని రూ.కోట్లలో డబ్బులు దండుకున్న ప్రజాశాంతి వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎ పాల్‌పై ఆంధ్రప్రదేశ్‌లో కూడా చీటింగ్ కేసులు నమోదయ్యాయి. ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ప్రజాశాంతి పార్టీ తరపున ఎంఎల్ఎ టికెట్ ఇస్తానని రూ.57 లక్షలు ఇచ్చి మోసపోయిన జిల్లెలగూడకు చెందిన వస్త్ర వ్యాపారి కిరణ్‌కుమార్ రెండు రోజుల క్రితం పంజగుట్ట పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు తరువాయి 2లో






# అఫ్గాన్‌లో ఆగని వరదలు

## 47 మంది మృతి



అఫ్గానిస్థాన్‌ను అకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో అకాల వర్షాలు, వరదల కారణంగా వందలాది మంది మృతి చెందారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. ఆస్తి నష్టం కూడా ఎక్కువగానే ఉంది. పలు ప్రాంతాల్లో ఇళ్లు పాక్షికంగా లేదా పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. పంట పొలాల్లోకి వరద నీరు చేరాయి. నగరాలు, పట్టణాల్లో రోడ్లు, ఆవాస ప్రాంతాలు మోకాలిలోతు నీళ్లలో చిక్కుకున్నాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నది. ఈ సమస్యలతో అల్లాడుతున్న అఫ్గాన్‌లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఆదివారం తెల్లవారు జామున ఫర్యాబ్ ప్రావీన్స్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. దీనితో గత మూడు రోజుల్లో మృతుల సంఖ్య 47కు చేరిందని అధికారులు ప్రకటించారు. గత నెల వరదల్లో మొత్తం 70 మంది మృతి చెందారు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్న అఫ్గాన్ ఈ తాజా ఉపద్రవం సృష్టించిన నష్టం నుంచి బయటపడేందుకు ప్రపంచ దేశాల మద్దతు కోరుతున్నది.

# ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీంరైసీ హెలికాప్టర్‌కు ప్రమాదం



**దుబాయ్:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. రాజధాని టెహ్రాన్‌కు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న జోల్ఫా నగరం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ దేశ అధికారిక మీడియా ఈ విషయాన్ని ప్రకటించింది. అయితే, ప్రస్తుతం అధ్యక్షుడి పరిస్థితి ఎలా ఉందనే విషయంపై ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. ప్రమాద స్థలానికి చేరుకునేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయని ఇరాన్ అధికారిక మీడియా తెలిపింది. అయితే, ప్రతికూల వాతావరణం ఇందుకు అవరోధంగా మారిందని చెప్పింది. ఆ ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోందని, గాలులు వీస్తున్నాయని పేర్కొంది. ఇబ్రహీం రైసీ(63) ఆదివారం అజర్‌బైజాన్ పర్యటనకు వెళ్లారు. అరస్ నదిపై రెండు దేశాలు కలిసి నిర్మించిన డ్యామ్‌ను ఆయన అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హాం అలియేవ్‌తో కలిసి ప్రారంభించాలన్నది ప్రణాళిక. అయితే, ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అనూహ్యంగా ప్రమాదానికి గురైంది.


# ప్రచండ విశ్వాస పరీక్ష నేడే






ప్రచండగా అందరికీ సుపరిచితులైన నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ సోమవారం విశ్వాస పరీక్షను ఎదుర్కోనున్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్టు సెంటర్) అధినేతగా, వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిగా పేరు సంపాదించిన ప్రచండ 2022 డిసెంబర్ 25న నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మూడు పర్యాయాలు ఆయన విశ్వాస పరీక్షను సమర్థంగా ఎదుర్కొన్నారు. కాగా, హోం మంత్రి రబిల మిచానే అక్రమాలకు పాల్పడ్డారని, సహకార నిధులను దుర్వినియోగం చేశారని ప్రధాన ప్రతిపక్షమైన నేపాలీ కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నది. మంత్రిని వెంటనే తొలగించి,విచారణజరిపించాలని కోరుతున్నది. నేపాలీ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ప్రచండ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనతా సమాజ్‌బాది పార్టీ (జెఎస్‌పి) కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ అంశంపైనే ప్రచండతో విభేదిస్తూ, గత వారం న మద్దతును ఉపసంహరించుకోవడంతో, నిబంధనలను అనుసరించి ప్రచండ మరోసారి విశ్వాస పరీక్షకు సిద్ధంకాక తప్పలేదు. సోమవారం హౌస్ ఆఫ్ రిప్రజెంటిటివ్స్‌లో ప్రవేశపెట్టే విశ్వాస పరీక్షను సులభంగానే నెగ్గుతానని ప్రచండ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద సుమారు ఏడాదిన్నరకాలంలో నాలుగోసారి చట్టసభలో విశ్వాస పరీక్షను ఎదుర్కోవాల్సి రావడం నేపాల్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి అద్దం పడుతున్నది.

# కాంగోలో కాల్పుల కలకలం



కాంగో రాజధాని కిన్షాసాలో కాల్పుల ఘటన కలకలం రేపింది. ఆదివారం తెల్లవారు జామున కాల్పులు చోటు చేసుకున్నాయని, ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారని సైనిక ఉన్నతాధికారులు ప్రకటించారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు జరిగిన కుట్రగా ఈ ఘటనను వారు అభివర్ణించారు. అయితే, భద్రతా దళాలు ఆ ప్రయత్నాలను సమర్థంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు. ఇలావుంటే, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సివిలియన్లు, మిలటరీ దుస్తుల్లో ఉన్న వ్యక్తుల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. కాంగో సమాఖ్య నేషనల్ అసెంబ్లీ సభ్యుడు మిచెల్ మోటో ముహిమా ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని, భద్రతా దళాలు అడ్డుకున్నాయి. అయితే, దాడికి పాల్పడిన వారి వివరాలనుగానీ, మృతులు ఎవరనే విషయాన్నిగానీ కాంగో అధికారులు వెల్లడించలేదు. ప్రభుత్వాన్ని కూల్చివేసే కుట్రను భగ్నం చేశామని మాత్రమే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతకు మించి సమాచారం ఇవ్వలేమని స్పష్టం చేశారు.

# గాజాపై తాజా దాడులు



అంతర్జాతీయ సమాజంతోపాటు, తన మంత్రివర్గంలోని కొంత మంది సభ్యులు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, గాజాపై దాడులను కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు పట్టుదలతో ఉన్నట్టు కనిపిస్తున్నది. సెంట్రల్ గాజాలోని డెర్ అల్ బలా నగరం సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో కనీసం 20 మంది మృతి చెందారు. వీరిలో మహిళలు, పిల్లలు ఎక్కువ మంది ఉన్నట్టు సమాచారం. రఫా నగరాన్ని ఇప్పటికే దారుణంగా దెబ్బతీసి, లక్షలాది మందిని నిరాశ్రయులను చేసిన ఇజ్రాయెల్ దళాలు, సెంట్రల్ గాజాలోనూ మారణకాండ సృష్టిస్తున్నాయి. పాలస్తీనాపై యుద్ధ మొదలుపెట్టి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, సాధించింది ఏమిటని ఇజ్రాయెల్ మంత్రి బెన్నీ గాన్జ్ నిలదీస్తున్నారు. గాజా యుద్ధం అనంతరం తీసుకోబోయే చర్యలపై స్పష్టతనివ్వాలని ప్రధాని నెతన్యాహును డిమాండ్ చేస్తున్నారు. జూన్ 8వ తేదీలోగా వివరాలు, విస్పష్టమైన ప్రణాళికను ఇవ్వకపోతే, మంత్రివర్గం నుంచి వైదొలగుతానని హెచ్చరిస్తున్నారు. సొంత కేబినెట్‌లోనే వ్యతిరేకత పెరగడంతో నెతన్యాహు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్టు సమాచారం. సాధ్యమైనంత త్వరగా యుద్ధాన్ని ముగించకపోతే, అంతర్జాతీయ సమాజంతోపాటు, దేశంలో.. సొంత పార్టీ నుంచే వ్యతిరేకత తప్పకపోవచ్చన్నది బహిరంగ రహస్యం. పాలస్తీనాను ప్రపంచ చిత్ర పటం నుంచి తొలగించాలన్న లక్ష్యంతో యుద్ధాన్ని కొనసాగిస్తున్న నెతన్యాహు ఒంటరిగా మిగిలిపోయే రోజు ఎంతో దూరంలో లేదు.

# యుకె ప్రధాని సునాక్‌పై ఒత్తిడి



ఆర్థికాభివృద్ధి మందగించడం నుంచి యువతకు ఉద్యోగావకాశాల వరకూ అనేక విషయాల్లో యునైటెడ్ కింగ్డమ్ (యుకె) ప్రధాని రిషి సునాక్‌పై రోజురోజుకూ ఒత్తిడి తీవ్రత పెరుగుతున్నది. ఆయన సమస్యల జాబితాలో‘గ్రాడ్యుయేట్ రూట్ స్కీమ్’ కొత్తగా చేరింది. బ్రిటన్‌లో చదువుతున్న విద్యార్థులు తమతమ కోర్సులు పూర్తయిన తర్వాత, రెండేళ్లపాటు యుకెలో ఉండేలా ఈ పథకాన్ని 2021లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఎక్కువ మంది భారతీయ విద్యార్థులే ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారు. కాగా, విద్యాభ్యాసం ముగిసిన తర్వాత కూడా రెండేళ్లు బ్రిటన్‌లోనే ఉండే అవకాశం కల్పించడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా ఉద్యోగ కల్పనలో గందరగోళ పరిస్థితులు ఎదురవుతున్నాయని కన్జర్వేటివ్ పార్టీకి చెందిన ఒక వర్గం సునాక్‌ను హెచ్చరిస్తున్నది. దీనితో ఈ పథకాన్ని నియంత్రించడం లేదా పూర్తిగా రద్దు చేయడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని ఆయన ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయాన్ని కన్జర్వేటివ్ పార్టీలోనే మరో వర్గం వ్యతిరేకిస్తున్నది. సునాక్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతున్న ప్రతిపక్ష లేబర్ పార్టీ, ‘గ్రాడ్యుయేట్ రూట్ స్కీమ్’లో మార్పులు లేదా రద్దును తిరస్కరిస్తున్నది. ఈ విధానం వల్లే యుకెలోని విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా పుంజుకుంటున్నాయని, ఇప్పుడిప్పుడు నిలదొక్కుకుంటున్న వాటిని తిరిగి సమస్యల్లోకి నెట్టడం సరికాదని వ్యాఖ్యానిస్తున్నది. దీనితో అన్ని రకాలుగా ఒత్తిడికి లోనవుతున్న సునాక్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తి రేపుతున్నది.

## ‘ఇసి గ్రీన్‌సిగ్నల్’ (మొదటి పేజీ తరువాయి)

చేయగల అంశాలను మాత్రమే చర్చించాలని, రైతు రుణమాఫీ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంశాలపై చర్చించవద్దని పేర్కొంది. అదే విధంగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన రాష్ట్ర అధికారులెవరినీ మంత్రివర్గ సమావేశానికి ఆహ్వానించవద్దని ఇసి ఆదేశించింది. కాగా రాష్ట్ర సచివాలయంలో శనివారం జరగాల్సిన మంత్రిమండలి సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శనివారం సమావేశంలో పాల్గొనేందుకు సచివాలయానికి వచ్చి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎదురు చూసినా ఇసి నుంచి అనుమతి రాలేదు. దీంతో రాత్రి 7 గంటలకు సమావేశం వాయిదా వేసి వెళ్లిపోయారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలు, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణ, రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుండగా పునర్విభజన చట్టంలో ఇప్పటివరకు ఎపి, తెలంగాణల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలను మంత్రిమండలి భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కానీ, ఇసి తాజా ఆదేశాలతో పలు అంశాలపై చర్చ ఉండబోదని తెలుస్తోంది.

## ఎల్లో అలర్ట్ (మొదటి పేజీ తరువాయి)

21న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. 22న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. 23న ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు.

**హైదరాబాద్ ప్రాంతాల్లో కురిసిన వర్షం**

హైదరాబాద్ నగరంలోని పలు చోట్ల ఆదివారం కురిసింది. అమీర్ పేట్, ఎస్‌ఆర్ నగర్, సనత్ నగర్, పంజాగుట్ట, సోమాజిగూడ, బేగంపేట, ఎర్రగడ్డ, బాలా నగర్, బోయిన్‌పల్లి, ఫతేనగర్ ప్రాంతాల్లో చిరు జల్లులు కురిశాయి. దీంతో లోతట్టు ప్రాంతాలకు భారీగా వరద నీరు వచ్చి నీటితో నిండిపోయాయి. మరో వైపు వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వర్షాల కారణంగా చాలా చోట్ల రోడ్లు చెరువులుగా మారడంతో పాటు డ్రెయిన్లు నీటితో నిండిపోయాయి. దీనితో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

## నికోబార్ దీవులను తాకిన ‘నైరుతి’

(మొదటి పేజీ తరువాయి)

నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలకు ముందస్తుగా నైరుతి రుతుపవనాలు చేరుకున్నాయని వాతావరణ అధికారులు తెలిపారు. దీంతో మే 31 నాటికి రుతుపవనాలు కేరళకు చేరుకునే అవకాశం ఉందన్నారు. గత 150 ఏళ్లలో కేరళలో రుతుపవనాల ఆగమన తేదీల్లో చాలా తేడాలు ఉన్నాయి. 1918 సంవత్సరంలో రుతుపవనాలు మొదటగా మే 11వ తేదీన వచ్చాయి. అయితే 1972లో ఆలస్యంగా జూన్ 18న కేరళను తాకాయి. గతేడాది జూన్ 8న రుతుపవనాలు కేరళకు చేరుకున్నాయి. 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న కేరళకు చేరుకున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ఆధారితమైనది కాబట్టి రుతుపవనాల ఆధారంగా దేశంలో పంటలు పండిస్తారు. ప్రస్తుతం దేశంలోని చాలా ప్రాంతాలు తీవ్రమైన వేడిని ఎదుర్కొంటున్నాయి. పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 48 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే దక్షిణ భారతదేశంలో వేడిగాలులు మొదలయ్యాయి. విపరీతమైన వేడి కారణంగా పవర్ గ్రిడ్‌పై ఒత్తిడి పెరిగి నీటి వనరులు కూడా ఎండిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశంలో రుతుపవనాల ముందస్తు ఆగమనం గొప్ప ఉపశమనమని చెప్పవచ్చు. భారతదేశ వ్యవసాయంలో 52 శాతం వర్షంపైనే ఆధారపడి ఉంది. ఈ క్రమంలో ఖరీఫ్ పంటకు జూన్, జులైలో రుతుపవనాల వర్షాలు కూడా చాలా అవసరం.

# నేటి నుంచి టిఎస్ టెట్ పరీక్షలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టిఎస్ టెట్ ) పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,86,386 మంది టెట్ పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు మే 20న (సోమవారం) ప్రారంభమై జూన్ 2తో ముగియనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇందులో మేడ్చల్‌లో అత్యధికంగా25 కేంద్రాలు ఉండగా, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సంగారెడ్డి, వరంగల్ జిల్లాలో ఒకే పరీక్ష కేంద్రం ఉన్నది. పరీక్ష కేంద్రం స్థాయి పర్యవేక్షకులను ఏర్పాటు చేశారు. కాగా వరంగల్‌నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నిక నేపథ్యంలో ఈ నెల 27న పరీక్ష లేకుండా షెడ్యూల్ ను రూపొందించారు. పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. టెట్ పరీక్ష మొదటి పేపర్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 99,958 మంది,పేపర్ 2లో 1,86,428 మంది దరఖాస్తు చేసుకున్నారు.టెట్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి 11:30గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 4:30 గంటల వరకు రెండు సెషన్‌లలో నిర్వహిస్తారు.

**జిల్లాల వారీగా పరీక్ష కేంద్రాల సంఖ్య :**

ఆదిలాబాద్ 1,భద్రాద్రి కొత్తగూడెం1హన్మకొండ4, హైదరాబాద్2,కరీంనగర్8, ఖమ్మం8, మహబూబ్‌నగర్2, మేడ్చల్ 25, నల్లగొండ1, నిజామాబాద్2, పెద్దపల్లి3, రంగారెడ్డి 17, సంగారెడ్డి 1, సిద్ధిపేట2, సూర్యపేట 2, వరంగల్1 పరీక్ష కేంద్రాలు.

| క్ర.సంఖ్య | తేదీ | పేపర్ /సబ్జెక్ట్ |
|---|---|---|
| 01. | మే 20 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 1 |
| 02. | మే 20 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్2 |
| 03. | మే 21 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 1 |
| 04. | మే 21 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్2 |
| 05. | మే 22 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 1 |
| 06. | మే 22 | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 2 |
| 07. | మే 24(మైనర్ మీడియం) | సోషల్ సేషన్1 |
| 08. | మే 24 | సోషల్ సేషన్2 |
| 09. | మే 28 | సోషల్ సేషన్1 |
| 10. | మే 28 | సోషల్ సేషన్2 |
| 11. | మే 29 | సోషల్ సేషన్1 |
| 12. | మే 29 | సోషల్ సేషన్2 |
| 13. | మే 30 | పేపర్ 1 సేషన్1 |
| 14. | మే 30 | పేపర్ 1 సేషన్2 |
| 15. | మే31 | పేపర్1 సేషన్ 1 |
| 16. | మే 31 | పేపర్1సేషన్ 2 |
| 17. | జూన్ 1(మైనర్ మీడియం) | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 1 |
| 18. | జూన్ 1(మైనర్ మీడియం) | మ్యాథ్స్ అండ్ సైన్స్ సేషన్ 2 |
| 19. | జూన్ 2 | పేపర్1 సేషన్ 1 |
| 20. | జూన్ 2 | పేపర్1 సేషన్ 2 |

# విరుచుకుపడ్డ ఎక్సైజ్ అధికారులు

## సారా తయారీ బెల్లం స్వాధీనం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం విరుచుకుపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన దాడుల్లో రూ.25 లక్షల విలువైన సారా తయారీ బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధాయానికి గండికొడుతున్న నాటు సారాను మూడు నెలల్లో నిర్మూలించాలని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డిలు రెండు రోజుల క్రితం జరిగిన రాష్ట్రస్థాయి అధికారుల సమావేశంలో ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో అన్ని జిల్లాల ఎక్సైజ్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు 24 గంటల వ్యవధిలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి తదితర ప్రాంతాల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి రూ.25 లక్షల విలువైన సారా తయారీ ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీ ముడి సరుకు మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి అక్రమంగా సరఫరా జరుగుతుంది. వీటిపై అధికారులు దృష్టి సారించి వరుస దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో నలుగురిని అరెస్టు చేసి మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు ఎస్ ప్రదీప్ రావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ దాడులు పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదే తీరులో అన్ని జిల్లాల్లో ముందుకు సాగి మూడు నెలల్లో నాటు సారాను అంతం చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు.

## 2 యుటిలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ రెండోసారి అక్కడి నుంచి పోటీలో ఉన్నారు. గాంధీ కుటుంబానికి సన్నిహితునిగా ముద్రపడిన కిషోరీలాల్ శర్మ ఈసారి కాంగ్రెస్ తరపున ఆమేథీలో పోటీ చేస్తున్నారు. బిఎస్‌పి నుంచి నన్హే సింగ్ చౌహాన్ బరిలో ఉన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కైసర్‌గంజ్‌లో ఈసారి డబ్ల్యుఫ్‌ఐ మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ బిజెపి తరపున పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ విజయం సాధించినప్పటికీ లైంగిక వేధింపుల ఆరోపణలు రావటం వల్ల బిజెపి ఆయనను పక్కనపెట్టింది. ఎస్‌పి తరపున రామ్‌భగత్, బిఎస్‌పి నుంచి నరేంద్రపాండే బరిలో ఉన్నారు. ఆర్‌జెడి అధినేత, బీహార్ మాజీ సిఎం లాలుప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య సరన్ లోక్‌సభ స్థానం నుంచి బరిలో ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలుపొందిన బిజెపి అభ్యర్థి రాజీవ్ ప్రతాప్ రూడీతో ఆమె తలపడుతున్నారు. లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ హాజిపూర్ నుంచి బరిలోకి దిగారు. గత రెండు ఎన్నికల్లో ఇక్కడ ఎల్‌జెపి అభ్యర్థులే విజయభేరీ మోగించారు. ఆర్‌జెడి నుంచి చంద్రరామ్ చిరాగ్‌తో పోటీపడుతున్నారు.

**అందరి చూపు నార్త్ ముంబయి వైపు**

ఐదో విడతలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం నార్త్ ముంబయి. బిజెపికి కంచు కోటగా భావించే ఈ స్థానంలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ బరిలో ఉన్నారు. గత రెండు ఎన్నికల్లో గోపాల్ శెట్టి కమలం పార్టీ తరపున గెలుపొందారు. కాంగ్రెస్ తరపున భూషణ్ పాటిల్ పోటీ చేస్తున్నారు. ముంబయి నార్త్ సెంట్రల్‌లో బిజెపి నుంచి ప్రముఖ లాయర్ ఉజ్వల్ నిఖమ్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున వర్ష గైక్వాడ ఆయనతో తలపడుతున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా నుంచి పోటీ చేస్తున్నారు. జమ్ముకశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి ఫయాజ్ అహ్మద్ మీర్ అబ్దుల్లాకు పోటీగా బరిలో నిలిచారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఇప్పటి వరకు 379 లోక్‌సభ స్థానాల్లో పూర్తయింది. ఐదో విడతలో 49 నియోజక వర్గాలకు సోమవారం పోలింగ్ జరగనుంది. ఆరో విడత ఈనెల 25న, ఏడో విడత పోలింగ్ జూన్ ఒకటిన జరగనుండగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

**అర్బన్ ఓటర్లు– ఆ అపవాదును తొలగించండి**

గత ఎన్నికల్లో ముంబయి, థాణె, లక్నో నగరవాసులు ఓటింగ్ పట్ల ఉదాసీనత కనబర్చారని ఎన్నికల సంఘం(ఇసి) పేర్కొంది. సోమవారం పోలింగ్‌లో ఈ ప్రాంతాలకు చెందిన పౌరులు ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించింది. అలా అర్బన్ ఓటర్లపై ఉన్న అపవాదును చెరిపివేయాలని కోరింది. మే 3న జరిగిన రెండో దశ పోలింగ్‌లో మెట్రోపాలిటన్ నగరాల్లో ఓటింగ్ నిరాశ కలిగించిందని ఇసి తెలిపింది.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

## జస్టిస్ చంద్రకుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అకాల వర్షాల వల్ల పంటలన్ని తీవ్రంగా దెబ్బతిన్నడంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ వర్షాల కారణంగా తడిసి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.అదేవిధంగా నష్టపోయిన ప్రతి పంటకు రైతులకు భీమా కంపెనీల నుండి పరిహారం ఇప్పించాలన్నారు. రైతుల తమ ధాన్యాన్ని ఐకెపి సెంటర్లకు తీసుకువచ్చేందుకు రవాణ సౌకర్యాం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో అక్కడ కనీస సౌకర్యాలు లేక రైతుల కష్టాలు వర్ణాతీతంగా ఉన్నాయని ఈ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని జస్టిస్ చంద్ర కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశం లో తెలంగాణ రైతు సంక్షేమ సమితి నాయకులు వొంగురు నర్సింహా, మెడిభావి ప్రభు, పృథ్వీరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్ కోసం పోలీసుల గాలింపు..

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేయించిన విషయం తెలిసిందే. తెలంగాణతో పాటు పాల్‌పై ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి కేసులు నమోదయ్యాయని పోలీసుల దర్యాప్తులో తేలింది. అతని కోసం ఎపి, తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. ఎంఎల్‌ఎ టికెట్లు ఇప్పిస్తానని రూ.కోట్లలో దండుకుని అజ్ఞాతంలోకి వెళ్లిన ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎ పాల్ కోసం పంజగుట్ట పోలీసులతో పాటు ఎపి పోలీసులు కూడా గాలిస్తున్నారు. పంజగుట్టలోని ఆఫీసర్స్‌కాలనీలో ఉన్న అతని కార్యాలయంతో పాటు ఇంటికి వెళ్లిన పోలీసులకు అతని ఆచూకీ లభించలేదు. కిరణ్‌కుమార్ లాగా మరికొందరు కూడా ఇదే పద్ధతిలో మోసపోయారని పోలీసుల దర్యాప్తులో తేలిపోవడంతో అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు కెఎ పాల్‌కు చెందిన బ్యాంక్ ఖాతాతో పాటు ప్రజాశాంతి పార్టీ బ్యాంక్ ఖాతాలను కూడా గుర్తించారు. అలాగే అతను ఉపయోగించిన బినామి వ్యక్తుల ఖాతాలను సైతం గుర్తించిన పోలీసులు బ్యాంక్ అధికారులతో మాట్లాడి వివరాలు తెప్పించుకుంటున్నారు. అయితే బ్యాంక్ ఖాతాలలో ఉన్న నగదును కెఎ పాల్ గతంలోనే విత్ డ్రా చేసినట్లు తెలుస్తుంది. అతని బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. పాల్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు టీంను ఏర్పాటు చేశారు. ఈ పోలీసు బృందం ఒకటి ఆంధ్రప్రదేశ్‌కు కూడా వెళ్లి అతని కోసం ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

**అభ్యర్థికి రూ.2 కోట్లు టోకరా...**

తిరుపతి ఎంఎల్‌ఎ టికెట్ ఇస్తానని తిరుపతిలోని ఓ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడి నుంచి కెఎ పాల్ రూ.2 కోట్లు తీసుకున్నాడు. సదరు బాధితుడు విజవాడ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేశాడు. ఇక కొత్తగూడెం జిల్లాకు చెందిన చక్రవర్తి కూడా ఇదే పద్ధతిలో పాల్ చేతిలో మోసపోయాడు. తనకు ఖమ్మం పార్లమెంట్ సీటు ఇస్తానని రూ.25 లక్షలు తీసుకుని మోసగించాడని చక్రవర్తి పేర్కొన్నారు. ఇదే పద్ధతిలో వైజాగ్‌కు చెందిన హేమలత కూడా అక్కడి ఎంఎల్‌ఎ టికెట్ ఇస్తానని నమ్మించి రూ.20 లక్షలు తీసుకున్నట్లు బాధితురాలు వాపోయింది.

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024


| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## 'ఇండియా' కూటమికే ఆధిక్యం!



ఏడు విడతల్లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా, ఇప్పటికే పూర్తయిన నాలుగు దశల్లో పోలింగ్ సరళి ప్రతిపక్ష 'ఇండియా' కూటమికే అనుకూలంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పలువురు రాజకీయ నాయకులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఈ కారణంగానే ప్రధాని మోదీ ఆందోళనతో ఉన్నారని, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) చీఫ్ అఖిలేష్ యాదవ్ ఆదివారం లక్నోలో మాట్లాడుతూ, మొదటి నాలుగు దశల పోలింగ్‌ను ప్రస్తావించారు. 'ఇండియా' కూటమికే ప్రజలు మద్దతు ప్రకటించారని ఓటింగ్ సరళి స్పష్టం చేస్తున్నదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కూటమి హవా నడుస్తున్నదని, ఇక్కడ అత్యధిక సీట్లు గెల్చుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఎదురుదెబ్బ తప్పదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తదితరులు కూడా ఇదే వాదన వినిపిస్తున్నారు. మొదటి నాలుగు దశల పోలింగ్‌ను గమనించిన తర్వాత ప్రధాని మోదీతోపాటు బిజెపి శ్రేణులకు కూడా ఓటమి భయం పట్టుకుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సోమవారం ఐదో విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ఓటింగ్ శాతంపై అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోలింగ్ సరళితో ఎవరికి పరిస్థితి అనుకూలంగా ఉందో అంచనా వేయవచ్చని నిపుణులు అంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ కూడా పోలింగ్ తీరుతెన్నులు, ఓటింగ్ శాతం ఆధారంగానే ఏ పార్టీకి ఎన్ని సీట్లు లభిస్తాయన్నది అంచనా వేస్తాయి.

## ఖర్గే ఫొటోలకు నల్ల ఇంకు..



పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర కాంగ్రెస్‌కు, పార్టీ అధినాయకత్వానికి మధ్య అభిప్రాయభేదాలు పెరుగుతున్నట్టు కనిపిస్తున్నది. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అధీర్ రంజన్ చౌదరి విమర్శించిన విషయం తెలిసిందే. 'ఇండియా' కూటమి గెలిస్తే, ప్రభుత్వంలో చేరకుండా, బయట నుంచి మద్దతునిస్తామని మమత ప్రకటించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. అయితే, అది చౌదరి వ్యక్తిగత అభిప్రాయమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేయడంపై, పశ్చిమ బెంగాల్‌లో పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కోల్‌కతాలోని పార్టీ కార్యాలయం పెట్టిన హోర్డింగ్స్‌లో ఖర్గే ఫొటోలకు కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు నల్ల ఇంకు పులిమారు. అంతేగాక, ఒక పోస్టర్‌పై 'తృణమూల్ కాంగ్రెస్ ఏజెంట్' అంటూ ఖర్గే ఫొటో కింద రాశారు. ఇంతకీ ఇది కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పనా లేక టిఎంసి లేదా బిజెపి వర్గాలు ఆ పార్టీలో విభేదాలు సృష్టించేందుకు చేసిన ప్రయత్నమా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## అమృత్‌పాల్ సింగ్‌కు 'మైక్'



పంజాబ్‌లోని ఖదూర్ సాహిబ్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ చేస్తున్న రాడికల్ బోధకుడు అమృతపాల్ సింగ్‌కు మైక్ గుర్తు లభించింది. 'వారిస్ పంజాబ్‌దే' సంస్థ చీఫ్‌గా వ్యవహరించిన అమృత్‌పాల్ సింగ్ భద్రతా చట్టం కింద అస్సాంలోని దిబ్రూగఢ్ జైల్‌లో ఉన్నాడు. కాగా, ఫరీద్‌కోట్ (రిజర్వ్) నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న సరబ్జీత్ సింగ్ ఖల్సాకు 'గన్న కిసాన్' (చెరకు రైతు) ఎన్నికల గుర్తును కేటాయించారు. అతను దివంగత ప్రధాని ఇందిరా గాంధీ హంతకుల్లో ఒకరైన బియాంత్ సింగ్ కుమారుడు. ఇందిరకు అంగరక్షకులుగా ఉన్న బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ ఆమెను 1984, అక్టోబర్ 31న ఆమె నివాసంలోనే హత్య చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు తీర్పు మేరకు వీరిని ఉరితీశారు. కాగా, పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తున్న 328 మంది అభ్యర్థులకు భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల చిహ్నాలను కేటాయించినట్లు పంజాబ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) సిబిన్ ఆదివారం తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులలో హార్మోనియం, డంబెల్స్, ఆపిల్, పటకారు, హాకీ స్టిక్, బాల్, స్టూల్, షిప్, గ్యాస్ సిలిండర్, బ్యాటరీ టార్చ్, అల్మిరా, కంప్యూటర్, బ్యాట్స్‌మన్, బ్యాట్, ట్రక్, మంచం, కాలీఫ్లవర్, పెట్రోల్ పంప్, టెలివిజన్, ల్యాప్‌టాప్, ఆటో రిక్షా, ప్రెజర్ కుక్కర్, ప్లాస్టరింగ్ ట్రోవెల్, ఫ్లూట్, డైమండ్, రోడ్ రోలర్, లెటర్బాక్స్, చిమ్నీ, కుట్టు యంత్రం వంటివి ఉన్నాయి. గురుదాస్‌పూర్‌లో 14 మంది ఇండిపెండెం ట్లు సహా 26 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అమృత్‌సర్‌లో బరిలో ఉన్న 30 మందిలవో 18 మంది స్వతంత్రులు. ఖదూర్ సాహిబ్ స్థానంలో 27 మంది అభ్యర్థుల కు గాను 18 మంది స్వతంత్రులు పోటీలో ఉన్నారు. జలంధర్‌లో 20 మంది అభ్యరులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, వారిలవో ఎనిమిది మంది స్వతంత్రులు ఉన్నారు. అదే విధంగా హోషియార్‌పూర్‌లో నలుగురు స్వతంత్రులుసహా మొత్తం 16 మంది అభ్యరులు ఉన్నారు. ఆనంద్‌పూర్ సాహిబ్‌లో 28 మంది అభ్యర్థులకుగాను 13 మంది స్వతంత్రులు, లూథియానాలో 43 మంది అభ్యర్థుల్లో 26 మంది స్వతంత్రులు ఉన్నారు. ఫతేఘర్ సాహిబ్‌లో మొత్తం 14 మంది అభ్యర్థుల్లో ఏడుగురు స్వతంత్రులు, ఫరీద్‌కోట్‌లో మొత్తం 28 మంది అభ్యర్థుల్లో 12 మంది స్వతంత్రులు. ఫిరోజ్‌పూర్ నుంచి 17 మంది స్వతంత్ర అభ్యర్థులుసహా మొత్తం 29 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. భటిండాలో 18 మంది అభ్యర్థులు ఉండగా, వారిలో ఎనిమిది మంది స్వతంత్రులు ఉన్నారు. అదే విధంగా సంగ్రూర్‌లో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే, వారిలో తొమ్మిది మంది స్వతంత్రులు. పాటియాలాలో 15 (మొత్తం 26) మంది పోటీలో ఉన్నారు. పంజాబ్‌లో మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు జూన్ ఒకటిన పోలింగ్ జరుగుతుంది.

## ముస్లింలపై బిజెపి కక్ష?



ముస్లింలపై బిజెపి కక్ష కట్టిందా? ఉద్దేశపూర్వకంగానే విమర్శలు చేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో హిందూ ఓటర్లకు గాలం వేస్తున్నదా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమిస్తున్నారు పలువురు ప్రతిపక్ష నాయకులు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నుంచి మొదలు పెడితే, కింది స్థా యి నాయకుడి వరకూ బిజెపికి శ్రేణులు ము స్లిం వ్యతిరేక ప్రచారంలో నిమగ్నమయ్యారని సిపిఎం ఆరోపించడమేగాక, భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కి ఫిర్యాదు కూడా చేసింది. దేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ఇలాంటి ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ కోరారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ర్యాలీలు, సభల్లో బిజెపి నాయకులు మూకుమ్మడిగా ముస్లింలపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. వారి నుంచి హిం దువులకు ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయాన్ని వ్యాప్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒకవేళ ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే, దేశ సంపద, ఆదాయంలో అత్యధిక భాగం ముస్లింలకే వె ళుతుందని, చివరికి హిందూ మహిళలు తాళిబొట్లను కూడా వారి కోసం ఇవ్వాల్సి వస్తుందని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు' అంటూ ముస్లింలను కించపరిచారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని, అప్పుడు ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని అమిత్ షా పదేపదే అంటున్నారు. ఆదివారం జంషెడ్‌పూర్ లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రతిష్టాపనకు కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ నాయకు లు హాజరుకాకపోవడాన్ని ప్రస్తావిస్తూ, వారికి ముస్లిం ఓటు బ్యాంకు పోతుందేమోనన్న భయం ఉందని ఆరోపించారు. హిందువులు దితీయ శ్రేణి పౌరులుగా మారిపోతారన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి నేతలు చేస్తున్న ఇలాంటి వ్యాఖ్యలు, ప్రకటనలతో ముస్లింల పట్ల వ్యతిరేకత పెరిగిపోయే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రత్యేకించి లౌకిక రాజ్యంలో మతపరమైన వ్యాఖ్యలు, విద్వేషపూర్తి వ్యాఖ్యానాలు నిషిద్ధం. బిజెపి నేతల తీరుపై సిపిఎం చేసిన ఫిర్యాదును ఇసిఐ సీరియస్‌గా తీసుకోవాలి. నామమాత్రపు చర్యలతో సరిపుచ్చకుండా, నిబంధనలను అనుసరించి కఠినంగా వ్యవహరించాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుంది.

## మాటకు మాట..



ఎన్నికల వేళ, రాజకీయ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ముఖ్యంగా బిజెపి, కాంగ్రెస్ నాయకులు నవ్వా? నేనా? అన్న చందంగా మారింది. ప్రత్యేకించి, ఐదో విడతలో పోలింగ్‌కు వెళుతున్న అమేథీ, రాయ్‌బరేలీ నియోజకవర్గాల్లో నేతలు మాటకు మాట అనుకుంటూ, ఎన్నికల వేడిని పెంచుతున్నారు. ఇటీవల రాయ్‌బరేలీలో జరిగిన ఒక భారీ ర్యాలీలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ గాంధీ కుటుంబానికి ఎన్నికల సమయంలోనే అమేథీ, రాయ్‌బరేలీ గుర్తుకొస్తాయని విమర్శించారు. గత ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి గెలిచిన సోనియా గాంధీ తిరిగి అటువైపు చూడలేదని ధ్వజమెత్తారు. అంతకు ముందు అమేథీ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించినప్పుడు రాహుల్ గాంధీ కూడా నియోజకవర్గానికి వచ్చిన దాఖలాలు లేవు అన్నారు. 'గత ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి గెలిచిన సోనియా, ఆమె కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఇక్కడికి వచ్చారు?' అని ప్రశ్నించారు. 'సోనియాకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. కానీ, రాహుల్, ప్రియాంకలకు ఏమైంది? కొన్నేళ్లుగా ఇక్కడ అనేక దురదృష్టకరమైన ఘటలు జరిగినప్పుడు కూడా వారు స్పందించలేదు' అంటూ ధ్వజమెత్తారు. థాయిలాండ్‌కు వెళ్లేందుకు సమయం ఉన్న ప్రియాంకకు, రాయ్‌బరేలీకి రావడానికి లేదా? అని అడిగారు. ఈ వ్యాఖ్యలకు ప్రియాంక అంతే ఘాటుగా సమాధానమిచ్చారు. 'ప్రతిపక్ష పార్టీల నాయకులు, ముఖ్యంగా మహిళల కార్యకలాపాలను అమిత్ షా పర్యవేస్తున్నారు' అని మండిపడ్డారు. ఎవరు, ఎప్పుడు, ఎక్కడ ఉంటారు? ఏం చేస్తారు? అనే వివరాలు సేకరించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తాను థాయిలాండ్ వెళ్లిన మాట వాస్తవమేనని అన్నారు. తన కుమార్తెను చూసేందుకు వెళ్లానని, అయితే, ఆ విషయం అమిత్ షాకు ఎలా తెలిసిందో అర్థం కావడం లేదని అన్నారు. తన వ్యక్తిగత అంశాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకని ప్రియాంక ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలకి వస్తే, దేశ ఆదాయం, సంపదను 'ఎక్కువ మంది పిల్లలు ఉండే' ముస్లిం మైనారిటీలకు దోచిపెడుతుందని, చివరికి హిందూ మహిళలు మంగళ సూత్రాలు కూడా అమ్ముకోవాల్సి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఈ అంశాన్ని పలు సమావేశాల్లో లేవనెత్తి, ప్రధానిపై విమర్శలు గుప్పించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రధాని వివరణ రూపంలో సవరణ చేసుకోక తప్పలేదు. తాను అధిక సంతానం గురించి మాట్లాడినట్టు చెప్పారు. ముఉస్లింల పేరును ఎక్కడా ప్రస్తావించలేదన్నది ఆయన వివరణ సారాంశం. ఏదిఏమైనా, ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే నాలుగు విడతల పోలింగ్ పూర్తి కాగా, మిగతా మూడు పర్యాయాలు జరగాల్సి ఉంది. దాదాపు అన్ని పార్టీల నాయకులు విమర్శలు, ప్రతివిమర్శల్లో మునిగితేలుతున్నారు.

## 'ఇందూరు'నేతల్లో క్రాస్ ఓటింగ్ భయం

**మైనారిటీలు, రైతులు, మెజారిటీ మహిళలు 'చేతి'కి చిక్కారని ఆశా!**

**ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసిన జాతీయ పార్టీల అభ్యర్థిలకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. అయితే క్రాస్ ఓటింగ్ మాకే కలిసి వస్తుందన్న ధీమాతో ఇరు పార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్న.. లోలోపల మాత్రం ఎవరి కొంప ముంచనుందోనని ఆందోళనలో ఉన్నారు. బిజెపి నుండి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్‌లు పోటీపడ్డారు. అయితే వీరు ముగ్గురు మొన్నటి శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి ఓడినవారే కావడం మూడు పార్టీల నుంచి రాజకీయ ఉద్దండులనే పోటీలో నిలిపాయి. ఇంత వరకు భాగానే ఉన్నా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడం, అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటి బయటపడడంతో పాటు నిజామాబాద్ జిల్లాలో అన్ని తానై చక్రం తిప్పిన ఇందూరు మాజీ ఎంపి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో జైలుకెళ్లడం వంటివి కలిసిరాకపోవడం మూలంగా ఈ నెల 13న జరిగిన పోలింగులో బారాస ఎలాగూ ఒడిపోతామని చేతులెత్తేయగా కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ నెలకొనగా ఎలాగూ కాంగ్రెస్‌ను నిలువరించేందుకే చివరి నిమిషంలో బిజెపికి అమ్ముడుపోయి క్రాస్ ఓటింగ్ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ మైనార్టీలు, రైతులు, గల్ఫ్ కార్మికుల కుటుంబాలు, బీడీ కార్మికులతో పాటు మహిళలు ఎక్కువ సంఖ్యలో పోలింగులో పాల్గొనగా మహిళల ఓట్లే గెలుపు, ఓటమికి కీలకంగా మారనున్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ సెగ్మెంట్లలో17 లక్షలకు. పైగా ఓటర్లు ఉండగా12 లక్షలకు పైగా ఓట్లు పొలయ్యాయి. ఇందులో 6.5 లక్షలకు పైగా మహిళలు ఓటు వేయగా పురుషులు 5.5లక్షల మంది ఓటింగులో పాల్గొనగా సుమారు లక్ష ఓట్లకు పైగా మహిళలు ఓటుహక్కు వినియోగించుకున్నారు. అయితే యువత, మహిళలు 'కాపు' సామాజిక వర్గం, పసుపు బోర్డు ప్రకటనతో రైతులు, రామ మందిర నిర్మాణంతో మెజార్టీ హిందువులు బిజెపికి మొగ్గు చూపారని, అలాగే బారాస క్రాస్ ఓటింగ్ బిజెపికి అనుకూలించిందని బిజెపి అభ్యర్థి, నాయకులు గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులతో పోలింగ్ సరళి, సమీక్షలు చేసి రెండవసారి అర్వింద్ గెలుపు ఖాయమని బిజెపి శ్రేణులు అంచనాకు వచ్చారు. ఎస్సి, ఎస్టీ, క్రిస్టియన్లు, ఇతర సామాజిక వర్గాల ఓట్లు మాకంటే మాకని బిజెపి, కాంగ్రెస్ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.ఈ పార్లమెంట్ పరిధిలో మూతపడ్డ ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ వేసి, బకాయిలను విడుదల చేయడంతో రైతులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపరని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. గల్ఫ్ కార్మికులను బిజెపి, బారాస ప్రభుత్వాలు పట్టించుకోలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గల్ఫ్‌లో చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇవ్వడం, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం, బీడీ కార్మికులకు కటాఫ్ లేకుండా కొత్తగా పీఎఫ్ ఉన్న 4 వేల పింఛన్ ఇస్తామని,3 వేలు మంజూరు పెంచడం వంటి హామీలు 'చేతు'కు కలిసి వచ్చాయని ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500.లకే సిలిండర్ ఇస్తున్నామని, మహాలక్ష్మి కింద పింఛన్ కు అర్హతలేని వారికి 2500 ఇస్తామన్న మాకే వేశారంటూ కాంగ్రెస్ నేతలు లెక్కలు వేసుకుంటున్నా రు. అలాగే ఇక్కడ మైనార్టీ ఓట్లు ఈసారి కీలకంగా మారనున్నాయి. బిజెపి హిందువాదాన్ని తెరపైకి తేవడంతో కాంగ్రెస్ పార్టీకే మైనార్టీలు ఓట్లు వేశారని కాంగ్రెస్ భావిస్తోంది.అయితే బారాస అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అనుభవమున్న నాయుడితో పాటు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడే అయినప్పటికీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లడం, ఈపార్టీ ఓట్లు క్రాస్ కావడం వంటి కారణాలు బారాసాను వెనుకంజలో పడేశాయి. జూన్, 4 వరకు వేచి చూడాల్సిందే మరి.

## పట్టభద్రుల ఆశయాలు, హక్కుల కోసం పనిచేస్తాం

**నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జెండా ఎగురవేస్తామని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రజలను హింస్తిస్తున్న ప్రభుత్వ పాలకులపై కొట్లాడి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడిన వ్యక్తిని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వెన్నుతట్టి నిలిచారన్నారు. ఇప్పుడు జరిగేది మేధావుల ఎన్నిక కాబట్టి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారు, మరో పక్క అదే పార్టీకి సపోర్టు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అలాం టి వాళ్లకు తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి రాజ్యాంగా న్ని, పేదప్రజలను రక్షించే కూటమని, సూర్యాపేటలో వార్ వన్‌సైడ్ మాత్రమే ఉండాలని కోరారు. కెసిఆర్ మీద ప్రజల కోసం కోట్లాడితే నా కుటుంబంపైన చిత్రహింసలు గురిచేసారన్నారు. ఈరోజు అదే పరిస్థితి కెసిఆర్ కుమార్తెకు రా లేదా అని హెచ్చరించారు. ఇదే సూర్యాపేటలో మంత్రి రెండు డిసిఎంలలో జ నాలను పంపించి నా ఆఫీస్‌పై దాడి చేయించారు. అలాంటి వాళ్లను శ్రీకృష్ణ జన్మ భూమికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని గుర్తించుకోవాలన్నారు. కెసిఆర్ ఉద్యోగులకు 317 జీవో తీసుకవచ్చి భార్యాపిల్లల్ని దూరం చేశారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌లలో గ్రూప్ 1,2,4, ఎస్‌ఎస్‌సి, ఇంజనీరింగ్ కోర్సులలో అన్నింట్లో స్కాములు జరిగాయని, 30వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్డర్ కాపీ ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని తొలగించి జిపిఎస్ విధానం తీసుకవస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని, రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని తెలిపార. పేదవాడికి కష్టం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదవాళ్ల తరపున ఉం టుందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎలు తప్పకుండా చెల్లించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సూర్యాపేట జిల్లాలోని అన్ని ఓట్లు తీన్మార్ మల్లన్నకు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పట్టభద్రుల వైపు ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం మీద ఎన్ని అడ్డంకులు వచ్చిన కానీ పోరాడే ప్రశ్నించే గొంతుకు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. గెలిచిన తరువాత విజయోత్సవ ర్యాలీ మొట్టమొదట సూర్యాపేటలోనే ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి తీన్మార్ మల్ల న్న గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు దోసపాటి గోపాల్, చకిలం రాజేశ్వరరావు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, సిపిఎం నాయకులు మల్లు లక్ష్మి , మల్లు నాగార్జునరెడ్డి,అంజద్ అలీ, ధరావత్ వీరన్ననాయక్, సురేష్‌రావు, కాకి కృపాకర్‌రెడ్డి, కేక్కిరణి శ్రీనివాస్, దామిడి రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుస్తున్నాం

**ఓటర్లు అన్ని ఆలోచించి ఓటేయాలి**
**చేసిన అభివృద్ధి చెప్పుకోకపోవడంతోనే ఓటమి**
**ప్రభుత్వ ఉద్యోగుల్లో వ్యతిరేకత**
**మాజీ మంత్రి కెటిఆర్**



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుస్తున్నారని మాజీ మంత్రి కె.తారక రామారావు అన్నారు. ఆదివారం భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ప్రజలకు చెప్పుకోలేకపోయామన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా వ్యతిరేకతతో ఒక వర్గాన్ని దూరం చేసుకున్నట్లు చెప్పారు. రాకేష్‌రెడ్డి స్వయంకృషితో పైకి వచ్చాడని, హైలి ఎజెకెటెడ్ వ్యక్తి రాకెష్‌రెడ్డి అన్నారు. మోడి అన్ని వర్గాలను మోసం చేస్తూ వస్తున్నడని, విభజన హామీలను తుంగలో తొక్కారన్నారు. యాదాద్రి ఆలయాన్ని కెసిఆర్ అద్భుతంగా నిర్మించారని, మరి బిజెపి వాళ్ళు గుడి కట్టి ఓట్లు అడుగుతున్నారన్నారు. కాళేశ్వరం లాంటి ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని, కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ 1స్థానంలో నిలిచిందన్నారు. ఉమ్మడి నల్గొండలో మూడు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని, యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మించామన్నారు. చేసిన పని సరిగా చెప్పుకోలేక పోయామని, అందుకే ఓటమి పాలయ్యామన్నారు. మా పాలనలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసినా స్వల్ప తేడాతో ఓటమి చెందామన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ పూటకో మాట మారుస్తుందని, 420 హామీలను ఇచ్చి అన్నింటిని కాంగ్రెస్ మర్చిపోయిందన్నారు. ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. 30 వేల ఉద్యోగాలను కెసిఆర్ భర్తీ చేస్తే, వాటి జాయినింగ్ లేటర్లు పంచుతూ రేవంత్‌రెడ్డి సొంత డబ్బా కొనట్టుకుంటున్నాడన్నారు. ఇది సిగ్గుచేటు, రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు అన్నారు. మన రాకేష్‌రెడ్డి విద్యావంతుడని, అటు వైపు ఉన్న ప్రత్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్, సొల్లు కబుర్లు చెప్పే మోసగాడన్నారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి పార్టీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. పక్క దేశం పాకిస్థాన్ భిక్షమేతుకునే విధంగా చేశానని మోదీ అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. మన దేశంలో ఒక్క పూట భోజనం చేస్తున్నారనేది మోదీకి గుర్తు రాదా అన్నారు. రాముడి పేరుతో మోదీ దేశ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 వరకు అన్ని ఎన్నికలను పూర్తి చేసి ప్రజలను మరోసారి గెలవాలని చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని, తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పిచైర్మన్ ఎలిమిటినేటి సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత, జిల్లా నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, కంచి మల్లయ్య, ఏ.సురేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి గెలిపించండి

**మీట్ ది ప్రెస్‌లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలని వరంగల్, ఖమ్మ, నల్గొండ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ బిజెపి అభ్యరర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ప్రేమేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వరంగల్, ఖమ్మ, నల్గొండ జిల్లాల పరిధిలో బిజెపికి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకున్నా కేంద్రంలోని మోడి ప్రభుత్వం కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో వ్యాగన్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్‌టైల్ పార్కు, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, ప్రఖ్యాత రామప్పకు యునెస్కో గుర్తింపుకై కృషి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి లాంటి పలు పనులను చేపట్టడం జరిగిందని, అలాగే ఈ ప్రాంతంలో వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం రైల్వే స్టేషన్ల ఆదునీకరణ లాంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు. వరంగల్, ఖమ్మ, నల్గొండ జిల్లాల పరిధిలో బిజెపికి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకున్నా ఎన్నో పనులు చేసిన మోదీ ప్రభుత్వం, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు, జీవో 317తో ఉద్యోగులు ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొన్నారని, వలస వాదుల పాలన కంటే ఎక్కువగా దగా చేసిన బిఆర్ఎస్‌ను గత ఎన్నికలలో గద్దె దించి కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేస్తే ఐదు నెలలలోనే కాంగ్రెస్ ఇచ్చినవి గ్యారెంటీలు కదని, గారడీలని తేలిపోయిందని అన్నారు. వరంగల్, ఖమ్మ, నల్గొండ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వంపై గొంతెత్తి పోరాటం చేయలేరని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా రేపు పార్లమెంట్ ఫలితాల తరువాత కాంగ్రెస్‌లోకి వెళ్లే అవకాశం ఉన్నందున బిఆర్ఎస్ మద్దతు ఇచ్చే అభ్యర్థిని గెలిపించినా ఉపయోగం ఉండదని చెప్పారు. గత పట్టబద్రుల నియోజకవర్గ ఎన్నికలలో తాను పోటీ చేస్తే 40వేలకు పైగా ఓట్లు వచ్చాయని, ఈసారి తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, టిడబ్ల్యూజేఎఫ రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్ పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయాలి

గుర్తింపులేని పాఠశాలలకు అనుకూలంగా డిఇఒ ప్రకటన

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వెంకటేష్, రమేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయకుండా గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని డిఈవో ప్రకటన చేయడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వెంకటేష్, రమేష్‌లు పేర్కొన్నారు. అసలు జిల్లాలో ఏ పాఠశాలలకు అనుమతులు ఉన్నవి? ఏ పాఠశాలలకు అనుమతులు లేవో బహిర్గతం చేయకుండా ప్రకటనలు జారీ చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గుర్తింపు లేని పాఠశాలలో చదివితే ఏమైనా సమస్యలు వస్తే తమకు సంబంధం లేదని ప్రకటించిన జిల్లా విధ్యాశాఖ అధికారి ఎందుకు గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి సీజ్ చేయడం లేదని ప్రశ్నించారు. గుర్తింపు లేకుండా నిర్వహణ జరిగితే గుర్తించి చర్యలు తీసుకునే బాధ్యత డీఈవోపై లేదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ నగరంలో రెండు శ్రీ చైతన్య పాఠశాలలు గుర్తింపు లేవని విన్నవించినా ఎందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికీ సీజ్ చేయడం లేదని , కరీంనగర్ జిల్లాలో ఏ ప్రాంతంలో ఏ పాఠశాలకు అనుమతులు ఉన్నాయో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలి



**ప్రజాపక్షం /నల్లగొండ :** పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఫీజులతో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో సంతోషిమాత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సంతోషిమాత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రీ ఓపెనింగ్ చేసినందుకు యాజమాన్య బృందానికి, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ లతీఫ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఇంద్ర, జనరల్ సర్జన్ డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో న్యూరో, ఆర్తో, గైనకాలజీ, ఫిజీషియన్ సెంటర్ ఫర్ బెడ్ రీడ్ పేషెంట్లు కొరకు ప్రత్యేకమైన వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, డాక్టర్లు అనంతరెడ్డి, కె.ఆర్ చారి, నర్సింగరావు, సురేష్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, ఐఎంఏ సెక్రటరీ రమేష్, వై. రామారెడ్డి, కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, పూల శీను, జమాల్ పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు తరువాతే ఎన్నికలు జరపాలి



**ప్రజాపక్షం/కోదాడ :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు.ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం అమలు చేయాలన్నారు నాటి హామీపై ఊసేలేని విధంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు బీసీలను బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేవిధంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పదవుల్లో సామాజిక న్యాయం కొరవడిందని, పదవుల్లో పెద్ద పీట వేస్తూ ఒకే సామాజికవర్గానికి అగ్రభాగం కట్టెబట్టిన తీరును గమనిస్తే సామాజిక న్యాయాన్ని ఆదిలోనే హత్యచేసిన వైఖరి కాంగ్రెస్ పార్టీదన్నారు. రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం గురించి పదేపదే ఉపన్యాసాలు ఇస్తున్నా తెలంగాణలో మాత్రం నాయకులు సామాజిక న్యాయాన్ని పక్కన పెట్టి కుటుంబాల పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల బీసీల ఓట్లకు కాంగ్రెస్ పార్టీ దూరమవుతుందని హెచ్చరించారు. సమావేశంలో టి.ఎస్.ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, సెక్రటరీ కీత రంజిత్‌శర్మ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి బీరవల్లి తరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఫుడ్‌కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలో వరంగల్ నుండి హైదరాబాదు బైపాస్ రోడ్‌లో ఏర్పాటుచేసిన రాఘవేంద్ర ఫుడ్ కోర్టును ఆదివారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదగాలని ఎదుటివారికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని సంధ్యా, ఉప్పలయ్య, శ్రావణ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ కోసం వచ్చిన లారీ దగ్ధం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలో ఓ పెట్రోల్ పంపులో డిజిల్ కోసం వచ్చిన లారీ తగలబడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ నుండి భువనగిరి వైపుకు వస్తున్న ఓ లారీ పట్టణ శివారులో ఉన్న పెట్రోల్ బంక్‌లో డీజిల్ పోసుకోవడం కోసం బంక్‌లోకి ప్రవేశించింది. ప్రమాధవశాతు లారీ డీజిల్ ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోవడంతో ట్యాంక్‌లో ఉన్న డీజిల్‌తో పెద్ద మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పెట్రోల్‌బంక్ సిబ్బంది ఫైర్ సిలిండర్ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

# దేశంలో కాంగ్రెస్‌కు అధిక సభ్యత్వాలు హుజూర్‌నగర్‌లోనే

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని ఇందిరాభవన్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నేతలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పరిచయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయడంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన, ఒత్తిడులకు లోన్‌చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఘనత నియోజకవర్గ ప్రజలదే అన్నారు. ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగబోతున్న మూడు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న మొత్తం 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులే గెలిచారన్నారు. దీనిని బట్టి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సునాయాసం అన్నారు. అన్ని ఎన్నికల లాగానే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో నియోజవర్గ పట్టభద్రులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వలనే జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు, యువతకు తీరని అన్యాయం జరిగిందన్నారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ అబ్జర్వర్ జగదీశ్వర్ రావు, సూర్యాపేట, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, శంకర్‌నాయక్, ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎంపిపిలు గూడెపు శ్రీనివాస్, ముడావత్ పార్వతికొండానాయక్, గోపాల్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,పిసిసి మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి,మంజూనాయక్, కొణతం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బస్సు భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

ఖమ్మంలో ఎంప్లాయిస్ యూనియన్ కరపత్ర ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తి కాలేదని ప్రభుత్వం వెంటనే విలీనానికి సంబంధించి అపాయింట్‌మెంట్ తేదీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగే బస్సు భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం ఆర్టిసి బస్టాండ్‌లో ముట్టడిన జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను కార్మికులకు పంచుతూ ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 2013 ఆర్‌పిఎస్‌కు సంబంధించిన 50 శాతం బాండ్ డబ్బులను కేవలం డ్రైవర్ ఉద్యోగులకు మాత్రమే చెల్లించారని మిగిలిన కార్మికులకు కూడా వెంటనే చెల్లించాలని అప్పారావు డిమాండ్ చేశారు. ఉద్యోగులను విభజించు పాలించు అనే రీతిలో యాజమాన్యం వ్యవహరిస్తుందని ఈ వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. కార్మికుల వేతనాలను ఒకటిన చెల్లించాలని 2017 ఆర్‌పిఎస్‌కు సంబంధించిన వేతన సవరణ చేసి మిగిలిన అలవెన్సులను పట్టించుకోకపోవడం పట్ల ఎంప్లాయిస్ యూనియన్ నిరసన వ్యక్తం చేస్తుందని వచ్చే నెల వేతనంతో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అకారణంగా సస్పెండ్ అయిన లేదా రిమూవ్ అయిన ఉద్యోగుల కేసులను పరిశీలించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అప్పారావు కోరారు. మహాలక్ష్మి పథకం కారణంగా ఆర్టిసి సిబ్బంది పై పని భారం పెరిగిందని ప్రతి బస్సులో 100కు మించి ప్రయాణికులు ఉంటున్నారని వెంటనే డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సహా సిబ్బంది నియమకాలు చేపట్టాలని కోరారు. బకాయిలను విడుదల చేయాలని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికుల దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ డిమాండ్లపై 21న మూడు గంటలకు బస్సు భవనం ముట్టడి జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, బుచ్చిబాబు, కోశాధికారి దామాల లాజర్, డిపో నాయకులు గోవర్ధన్, ప్రదీప్ కుమార్, చెన్నారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఎగుమతుల్లో స్థానికతపై లొల్లి

సత్తుపల్లిలో లారీ యజమానుల ఆందోళన

మణుగూరు లారీ ఓనర్స్ సంఘీభావం



**ప్రజాపక్షం/ఖమ్మం/ మణుగూరు :** బొగ్గు ఎగుమతికి సంబంధించి స్థానికతపై లొల్లి జరుగుతుంది. స్థానిక లారీలకు బొగ్గు లోడింగ్ కేటాయించకుండా సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తుందని రోడ్డు మార్గాన బొగ్గును తరలించడం నిలిపివేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సత్తుపల్లి లారీ యజమానుల సంఘం ఆందోళన చేపట్టిన విషయం విధితమే. సత్తుపల్లి లారీ యజమానుల ఆందోళనకు మణుగూరు లారీ యజమానుల సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. బొగ్గు గనుల ఏర్పాటు సమయంలో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీ ఇప్పుడు అమలు చేయాలని కానీ లారీలకు లోడు చేయకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని మణుగూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. సత్తుపల్లి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి యాజమాన్యం తీరు మార్చుకోక పోతే ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. సత్తుపల్లిలో తక్షణం స్థానిక లారీలకు బొగ్గును సరఫరా చేసే అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, శ్రీను, వెంకన్నబాబు, లాలు, తాతబ్బాయి, అంజయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే హెచ్చరించారు. మండల వ్యాప్తంగా రైతులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో ఆయన ఆదివారం పట్టణంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసి రైతులు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన కోరారు. రైస్ మిల్లర్లు రైతులపై చేస్తున్న దౌర్జన్యాలను తప్పుపడుతూ రైతులకు అండగా నిలిచేందుకు పరిశీలనకు వచ్చామని ఆయన అన్నారు. అకాల వర్షాలతో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. వీరితోపాటు జెసి బీన్ షాలో, డిస్టిక్ మేనేజర్ గోపికృష్ణ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ సబిత, జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ ,ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి ఎమ్మారై వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో కెటిఆర్ పర్యటన

మూడు చోట్ల సమావేశాలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటి రామారావు ఈనెల 20న సోమవారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు చేరుకుని ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశం సింగరేణి జెకె గ్రౌండ్స్‌లో జరగనుంది. బిఆర్ఎస్ బలపర్చిన పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జరిగే సమావేశంలో ఆయన పాల్గొన నున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారు. నాలుగు గంటలకు ఖమ్మం ఎస్‌బిఐటి కళాశాలలో జరిగే సమావేశంలో కేటిఆర్ పాల్గొననున్నారు. కేటిఆర్ తో పాటు ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొననున్నారు.

# ఫేక్ లింక్స్ ఓపెన్ చేయవద్దు

తప్పుడు లింక్స్ షేర్ చేస్తే కేసులు నమోదు

యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** వాట్సప్‌లలో వచ్చే అనవసర లింక్స్,ఏపికె లు డౌన్‌లోడ్ చేసుకొని సైబర్ నేరస్థుల వలలో చిక్కుకోవద్దని అవి అన్నీ కూడా ఫేక్ అని యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర చెప్పారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట ఇటీవల సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లో ఎస్ బిఐ రివార్డు అంటూ వైరల్ అవుతున్న మోసపూరిత అంశంపై ఆయన మాట్లాడారు.ఎస్ బిఐ రివార్డు లింక్ ఫేక్ అని అది నమ్మి లింక్ ను క్లిక్ చేస్తే స్మార్ట్ ఫోన్ డేటా సైబర్ నేరగాళ్లకు చిక్కినట్లే అని అన్నారు.నెట్ బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్లు జమ అయ్యాయని.. ఈ నగదును పొందేందుకు చివరి రోజు అని వెంటనే ఎస్బీఐ రివార్డ్ యాప్ ను ఇన్స్టాల్ చేసుకోమని చెప్పటంతో ఇది నిజమని నమ్మి ఎస్బీఐ రివార్డు ఏపీకే ఫైల్‌ను ఇన్స్టాల్ చేసుకుంటే వారి అకౌంట్లో నగదును కొల్లగొడుతారన్నారు.ఎస్బీఐ రివార్డు పేరిట పంపుతున్న మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొందరు సైబర్ నేరగాళ్లు రివార్డు పాయింట్స్ పేరిట వాట్సాప్, మెసేజ్ల రూపంలో ఏపీకేలు పంపుతున్నారని వివరించారు.ఎవరు కూడా మెసేజ్లు,ఏపీకేలు షేర్ చేయరని ఇలాంటి లింక్లపై క్లిక్ చేయకుండా, డౌన్లోడ్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇది ఒక్కరితోనే కాకుండా ఇది ఫార్వార్డ్ చేస్తున్నారని ప్రజలు మోసపోయేలా ఫేక్ లింకులను ఫార్వార్డ్ చేస్తే సైబర్ క్రైమ్ కింద కేసులు నమోదు చేస్తామని ఈసంధర్భంగా హెచ్చరించారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో జరుగుతున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వనమోత్సవంతో పాటు అమ్మవారి బోనాలు కుంకుమ నైవేద్యం సమర్పించారు. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలందరినీ చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నటువంటి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్లోల్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ ఎంపిటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు టంటం లక్ష్మ య్య, సంధిగారి బసవయ్య, మాజీ సర్పంచులు గడ్డం బాల్ రెడ్డి, ఎర్రం మనోహర్, బండారు ఆగమయ్యగౌడ్, జిల్కపల్లి అశోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/గుండాల :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం గుండాల మండలంలోని బ్రహ్మణపల్లి, సుద్దాల గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపి, పిఏసిఎస్ కేంద్రాలలోని ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతుల ధాన్యం తడిసిపోకుండా చర్యలు తీసుకోవాలని, లారీలు, బస్తాల కొరత లేకుండా చూడాలని అన్నారు. వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఇబ్బంది, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకొని ధాన్యాన్ని రైతుల వద్ద నుండి ఎటువంటి తరుగు లేకుండా, కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీను, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## జూన్ 8 వరకు ప్రజావాణి లేదు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు, అలాగే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ వంటి కారణాలవల్ల కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 8 వరకు నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధించినందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతి సోమవారం ఫిర్యాదులు సమర్పించేందుకు నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఎఎస్ఐ అని ఫోన్ చేసి రూ.75వేలు టోకరా పెట్టిన ఆగంతకుడు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** హలో నేను ఏఎస్ఐని మాట్లాడుతున్నా మా ఎస్ఐ కుమార్తెకు చాలా సీరియస్‌గా ఉంది. నేను మీకు రూ.75వేలు నగదు పంపిస్తున్న ఫోన్ పే ద్వారా నాకు తిరిగి ఆ మొత్తాన్ని పంపిండి అంటూ ఆగంతకుడు ఫోన్‌కాల్ చేసి సైబర్ నేరాలకు పాల్పడి పెట్రోల్ బంక్ యజమానికి రూ.75వేలు టోకరా పెట్టిన ఈ ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో శుక్రవారం త్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే పట్టణంలోని ఓ బంక్ యజమానికి ఈ నెల 17న రాత్రి సమయంలో నేను ఏఎస్ఐని మాట్లాడుతున్నాను నా దగ్గర రూ.75వేల నగదు ఉంది. నగదును మా మనిషి ద్వారా నీ వద్దకు పంపుతున్నాను.వెంటనే నా అకౌంట్లోకి ఫోన్ పే ద్వారా అమౌంట్ పంపండి అని ఫోన్ చేశాడు. దీంతో ఆ బంక్ యజమాని నావద్ద ఫోన్ పే లేదని సమాధానం చెప్పడంతో మీకు తెలిసిన వారు ఉంటే వారిని నుండి పంపించండని ఆదేశించడంతో దీంతో సదరు బంక్ యజమాని పట్టణానికి చెందిన ఒక వ్యక్తికి నంబర్ ఇచ్చాడు.వెంటనే ఆగంతకుడు ఆ వ్యక్తి నెంబర్‌కు ఫోన్ చేసి కొంచెం అర్జెంట్‌గా ఉంది వెంటనే ఫోన్ చేయాలని పట్టణానికి చెందిన మరో బంక్‌లో పనిచేసే సిబ్బంది నెంబర్ ఇచ్చాడు.ఆయన మాటను నమ్మిన వ్యక్తి ఆ వ్యక్తి ఆయన వద్ద సరిపోను మొత్తం నగదు లేనప్పటికి మరో వ్యక్తిని పిలిపించుకుని ఇరువురు కలసి మొత్తం రూ.75వేలు ఫోన్ పే ద్వారా పంపించారు. తిరిగి సైబర్ నేరగాడు వెంటనే అమౌంట్ జమైన పెట్రోల్‌బంక్ సిబ్బందికి ఫోన్ చేసి నేను ఏఎస్ఐని మాట్లాడుతున్నాను నీ ఖాతాకు రూ.75వేలు ఫోన్‌పే ద్వారా వచ్చాయని వాటిని నేను పంపిన క్యూఆర్ కోడ్‌కు పంపమని ఆదేశించాడు.వెంటనే అతను పంపించాడు. ఫోన్ పే ద్వారా నగదు పంపిన ఇరువురు ఎంత సమయం వేచి చూసిన ఏఎస్ఐ పంపిస్తాన్న డబ్బు తేకపోవడంతో తాము సైబర్‌నేరగాడి చేతిలో మోస పోయామని గ్రహించి వెంటనే సైబర్ క్రైమ్ ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు.ఇలాంటి సంఘటన నెలరోజుల క్రితం మరో బంకులో కూడా జరిగిందని అప్పుడు రూ.30వేలు ఇలాగే చెప్పి కేటుగాళ్లు కాల్ చేసినట్లు సమాచారం.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి



**ప్రజాపక్షం/డిండి :** ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో సిపిఐ, సిపిఐ ప్రజా సంఘాలు బలపరిచిన కాంగ్రెస్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి మండల పట్టభద్రులను కోరారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని అందుకోసం సిపిఐ, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు కృషి చేయాలని సూచించారు. సిపిఐ శ్రేణులు మల్లన్న గెలుపుకై పకడ్బందీగా పనిచేయాలని సూచించారు.

## టిఎస్‌కు బదులుగా టిజినే వాడాలి

కలెక్టర్ హనుమంతు జెండగే



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ప్రభుత్వం టిఎస్‌కు బదులుగా టిజిని తెలంగాణ సంక్షిప్త పదంగా మార్చాలని ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టిజిగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు.ఇది తక్షణమే అమల్లోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందన్నారు. వెబ్సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, ఆన్లైన్ ప్లాట్ ఫామ్ లలో, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టమెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టిఎస్‌కు బదులు టిజి గా మార్చి ఈనెల 26 వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

## వాకర్స్‌తో తీన్మార్ మల్లన్న మార్నింగ్ వాక్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ పబ్లిక్ గార్డెన్, వరంగల్‌లోని కేయూ గ్రౌండ్‌లో ఆదివారం మార్నింగ్ వాకర్స్‌ను గ్రాడ్యుయేట్‌తో కలిసి ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ హరిబాబు, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింత రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'నెక్కొండ'లో 2146 ఎంఎల్‌సి ఓట్లు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఎంఎల్‌సి ఓట్లు 2146 నమోదయినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. మండలంలో రెండు పోలింగ్‌స్టేషన్‌లో 144, 145 ఎన్నికల అధికారులు గుర్తించారు. 144 పోలింగ్‌స్టేషన్‌లో 773 పురుషులు, 355 మంది స్త్రీలు , మొత్తం 1128 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా పోలింగ్ నెంబర్ 145లో పురుషులు 724, స్త్రీలు 294 మంది మొత్తం 1018 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. రెండు పోలింగ్‌ల బూత్‌లలో 1497 పురుషులు, అలాగే 649 మంది స్త్రీలు మొత్తం 2146 ఎంఎల్‌సి పట్టభద్రుల ఓటర్లు వారి ఓటు హక్కును ఈ నెల 27న ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## రూ. 1116 కే జీలుగు విత్తనాలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** భూసారంపెంపొందించే కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలానికి మొదటి విడుతలో 310 క్వింటాళ్ళ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారి జాలి లక్ష్మారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. కమలాపూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... 30 కిలోల బస్తా పూర్తి ధర రూ. 2790 కాగా సబ్సిడీ రూ. 1674 పోగా రూ. 1116 రైతుల చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ సమర్పించి సోమవారం నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమలాపూర్ లో గాని, ఆగ్రోస్ అంబాల నుండి తీసుకోవచ్చని తెలిపారు.

## జనగామలో దొంగతనం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఏరియాలో భారీ దొంగతనం జరిగింది. మార్కెట్ వెనక బాగం సమాదులకు వెల్లె రోడ్డులోని గొల్లపల్లి వెంకటేష్ ఇంట్లో దొంగలు పడి ఎనిమిది లక్షల రూపాయల నగుదు, 10 తులాల బంగారం, 80 తులాల వెండి దొంగిలించుకుపోయినట్లు బాధితులు పోలీసులకు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం గొల్లపల్లి వెంకటేష్ వృత్తిరీత్యా రిటైర్ట్ రైల్వే ఉద్యోగి. ఆరోగ్య సమస్య రీత్యా వారం రోజుల క్రితం సర్జరి కోసం హైదరాబాద్ వెళ్లాడు. తిరిగి ఆదివారం ఇంటికి రాగా ఇంటి తాళం తీసి ఉంది. తలుపులు తెరిచి చూడగా బీరువా డోర్లు పగలగొట్టి 8లక్షల నగదు, 10 తులాలబంగారం, 80తులాలవెండి అపహరించుకుపోయారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీంలను రంగంలోకి దింపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ రఘుపతిరెడ్డి తెలిపారు.

## దుర్గామాత ఆలయంలో పూజలు



**ప్రజాపక్షం/జనగామ రూరల్ :** జనగామ మండలంలోని పసరమండ్ల గ్రామంతో దుర్గామాత ఉత్సవాలు జరగగా ఆలయంలో కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పిల్లా పాప, పాడి పంటలతో మంచి జీవనం కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలికారు.

## ఇల్లందలో అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. అలనాటి గుర్తుగా గురువులతో కలసి విద్యార్థులు పాఠశాలలో మొక్కలునాటారు. 75 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో పాల్గొన్న బ్యాచ్ మేట్స్ చదువుకునే రొజులను గుర్తుచేసుకుని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆద్యంతం చిన్ననాటి స్మృతులను నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యయుడు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రవికుమార్, శ్రీహరి, శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేష్ బాబు, కత్తి కుమారస్వామి,లక్ష్మినారాయణ, పూర్వ విద్యార్థులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ప్రముఖ యోగా గురు పోషాల శ్రీనివాస్, శ్రీపాద రాము, నూక శ్రీధర్, కుమ్మం శోభన్ బాబు, ఉపెందర్, నాగరాజు, వేణు, విద్యాసాగర్, వేణు, రాజు, సారంగపాణి, సురేష్, లావణ్య, దీప, లలిత, జీవనజ్యోతి, సునీత, రజిత. తదితరులు పాల్గొన్నారు.

## 'తడిసిన ధాన్యం కొనాల్సిందే'

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కల్లాల్లో వర్షానికి తడిసిన వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ జేశారు. ఆదివారం జగదేవ్‌పూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా రైతులతో కలసి మాట్లాడారు. మండలంలో వరి ధాన్యం కొనుగోల్లు నత్తనడక సాగుతుండటంతో వర్షాలకు కల్లాలలో ధాన్యం తడిసిపోయి రంగు మారుతందని వారన్నారు. ఈ క్రమంలో తేమ శాతంతో సంబంధం లేకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ జేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లను సన్న, దొడ్డు రకాల ధాన్యంకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయం మాజీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పనులు నాణ్యతగా నడిచేనా?

పూజారుల అతిథి గృహ నిర్మాణాల్లో కమీషన్లు

సర్వత్రా చర్చోపచర్చలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరకు దేశ నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారు. అలాగే రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు కూడా సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు చాలా దూరం నుండి వస్తారు. వచ్చిన మంత్రులకు మేడారం పూజారులు స్వాగతం పలికి సమ్మక్క సారలమ్మల గద్దెలకు వద్దకు తీసుకెళ్ళి వారికి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఇలా ఎన్నో సంవత్సరాలు చేసిన పూజారులకు అతిథి గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వారిని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి సీతక్క 17వ తేదీన జనవరి ఒకటో నెలలో రూ.1.5 కోట్ల నిధులను మేడారం పూజారులకు అతిథి గృహాల నిధులను రూ.1.5 కోట్లతో మంజూరు చేశారు. మేడారం జాతర అనంతరం పూజారుల అతిథి గృహం పనులు ప్రారంభమయ్యాయి. కానీ విడ్డూరం ఏమిటంటే ఆ కాంట్రాక్టర్, మేడారం ఈవో కుమ్మక్కై పూజారుల అతిథి గృహాలలో కమిషన్‌కు కక్కుర్తి పడుతున్నట్లు సమాచారం. ఎన్నో సంవత్సరాలుగా పూజారులుగా పనిచేస్తున్న వారికి అతిథి గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికి ప్రభుత్వం నిధులు ఇచ్చిన అనంతరం ఈవో నిధులపై కన్నేశాడు. ఆ నిధులలో పర్సంటేజ్ కొరకు చూస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై పూజారుల సంఘంలోనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి పూజారుల అతిథి గృహాలకు నాణ్యతగా కట్టించే విధంగా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.5 కోట్లతో నిధులు కేటాయించి ఆ నిధులను పూజారుల అతిథి గృహానికి ఖర్చు చేయాలని పలువురు అంటున్నారు.

## ఇసుక అక్రమ తరలింపు ట్రాక్టర్ సీజ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని మండలగూడెం గ్రామంలోని వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఆదివారం పోలీసులు ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా వాగు నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పర్శ రాజశేఖర్, పర్శ గట్టయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మండలంలో ఎవరైనా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## శివాని విద్యార్థుల విశ్వరూపం



**ప్రజాపక్షం/హన్మకొండప్రతినిధి :** ఎప్‌సెట్ ఫలితాలలో హన్మకొండలోని శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విశ్వరూపం ప్రదర్శించినట్లు కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. శనివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాలలో శివాని కళాశాల విద్యార్థులు చరిత్ర తిరగరాస్తూ మంచి ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. గుర్రం వర్షిత 3854 ర్యాంకు, చీమకుర్తి సాద్విక 4036 ర్యాంకు, వోడపల్లి అశ్విత 5731, కుసుమ శ్రీజ 6316, దాసరి స్వేత 8917, తిప్పారపు గణేష్ 9080, అరికిల్ల నిస్సీ 9732, రాయబోయిన తిరుపతి 9813, వద్దే రిషిత ప్రియ 10668,తనుగుల శృతి 12011, ఆంగోతు అఖిల్ 12559, గుగులోతు సంగీత 12661, మాసిపెద్ది జస్వంత్ 12994, సాదెం స్రవంతి 13879, ఒజ్జెల రమేష్ 13894,కోమాకుల రవళిక 14215, పెంతల అక్షయ 15208, రొండ్ల శివ ప్రసాద్ 16005, మహ్మద్ రియాజ్ 16006,బానోతు బన్ని 16290,దాసరి సంజయ్‌కుమార్ 16851,బైకాని వెన్నెల 17705,గుగులోతు చందన 17797,ఎ.రితీష్ 19188,బొరిగం వెన్నెల 20350, బడావత్ సింధు 20670, బురుగు శ్రీజ 20937, సింగారపు శివ వర్దన్ 21410, పోతర బోయిన భువన 21543, తీగల స్పందన 22014, అంగోజు శ్రీజ 22679, కాసా రస్మిత 23204, గోనె శివాని 23485, బచ్చలి వాసవి 24038, కోరె మేఘన 24245 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు, ఎన్ రమేష్, ఏ.మురళీధర్, వి.సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందించారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా..

సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** బ్రాండెడ్ కంపెనీల పేరుతో కాలం చెల్లిన,నకిలీ విత్తనాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమీషనర్ బి.అనురాధ తెలిపారు.ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీఫ్‌లో పంటలు సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలు విక్రయించే ముఠా బారిన పడకుండా రైతులకు నాణ్యమైనా విత్తనాలు అందించేందుకు డిజిపి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లా పరిధిలోని విత్తన,ఎరువులను,గోడౌన్లను రవాణ వాహనాలను అకస్మికంగా తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అనుమతులు లేకుండా అక్రమంగా విత్తనాలు విక్రయిస్తే వారిపై పిడీయాక్ట్ నమోదు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

## 'ఆశా'లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వండి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఎగ్జామ్‌పై వెంటనే స్పష్టత ఇవ్వాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నీలాదేవి అధ్యక్షతన ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాల్లో అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 18వేలు ఇవ్వాలని, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండె బోయిన రవిగౌడ్, చుంచు మంజుల, నాగమణి, దేవి, సరిత, పాపా, సంధ్య, భాగ్యలక్ష్మి, రమాదేవి, చంద్రావతి, రజిత, సుభద్ర, రమణమ్మ, 50 మంది ఆశాలు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగ్‌లు చేయరాదని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఇన్సెంటివ్ డబ్బు విడుదల చేయాలి



పట్టు రైతుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రభుత్వం పట్టు రైతులకు ఇచ్చిన ప్రోత్సహకాన్ని మార్కెట్లో పట్టు గూళ్ళు అమ్మిన వెంటనే చెల్లించాలని ఇన్సెంటివ్ సైతం రేతుల ఖాతాల్లో జమ చేయాలని పట్టు రైతుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ళ ఐలయ్య,ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టు గూళ్ళ మార్కెట్లో అమ్మకంలో అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా కొనుగోళ్ళు జరిగేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విక్రయ కేంద్రాల్లో కనీస వసతులు లేవని మౌళిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేవారు.మందులు,ఇతర సామాగ్రిని 90 శాతం సబ్సిడితో ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టు రైతుల సహకార సంఘం కోశాధికారి రాగుల రాజు,జిల్లా కమిటీ సభ్యులు పెద్దోళ్ళ నర్సింహులు,రేగుల దేవయ్య, సంతోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, జడ్పిటిసిలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో దొరల అహంకారం, అక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిందని, యావత్తు తెలంగాణ ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇస్తే బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆస్తులను కొల్లగొట్టి, విద్య, ఉద్యోగాలు లేకుండా యువతను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఐదు నెలల్లో కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత పద్ధతిలో ఎంపిక చేసిందని, మెగా డిఎస్సి వేసిందని, ములుగులో వైద్య కళాశాల ప్రారంభం చేసి వైద్య కళాశాల యందు అలాగే ఆరోగ్యశాఖ నందు ఉద్యోగాల భర్తీ చేపట్టిందని తెలిపారు. ప్రశ్నించే గొంతుకు తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల జడ్పిటిసి నామకరం చందు, వైస్ ఎంపిపి బొల్లె భాస్కర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, జిల్లా టిపిసిసి మీడియ కోఆర్డినేటర్ సునార్కని సాంబశివ, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షుడు నగేష్, మండల కోఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 'జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి'

**ప్రజాపక్షం/శాయంపేట :** హన్మకొండ జిల్లా శాయంపేట మండల నూతన ప్రెస్‌క్లబ్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. శాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు గుంటి విద్యాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామ్‌చందర్, దుర్గాప్రసాద్, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండం రవిందర్ రెడ్డి, కంకనాల సంతోష్, వేణు మాధవ రావు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు ముదిగిరి ఓదెలు, శాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వట్టిపల్లి, బస్వాపూర్‌ల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరువురి కుటుంబాలకు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. ఆదివారం వట్టిపల్లి, బస్వాపూర్‌లో మృతులు కొమ్మాట లక్ష్మీ , బస్వరాజు యాదగిరి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల రజక సంఘం నాయకులు యాదగిరి, బాల్‌నర్సయ్య, నర్సింలు, పాండు, సాయిబాబా, దుర్గయ్య, యాదగిరి, చంద్రయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'పట్టభద్రుల' కోసం ప్రశ్నించే గొంతును గెలిపిద్దాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రజాపక్షం/తొర్రూరు :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు, ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని శ్రీనివాసగార్డెన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పట్టభద్రుల కోసం ప్రశ్నించే గొంతు రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నాడు కేసీఆర్ హయాంలో 24గంటల కరెంటు, రైతు బంధు, రైతు భరోసా సమయానికి అన్నదాతలకు అందేదని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులను ఆగం చేసిందని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన నియామకాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి స్వయంకృషితో పైకి వచ్చాడని చెప్పారు. ఎన్నికల్లో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం పట్టభద్రులకు వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికను సవాల్‌గా తీసుకొని ప్రతీ ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవాలన్నారు. ఈ నెల 22న తొర్రూరులో జరిగే పట్టభద్రుల బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ, జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కర్త, సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, గాంధీనాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి, సుందర్, రాంరెడ్డి, నవీన్, రాంచంద్రయ్యశర్మ, ఎన్నమనేని శ్రీనివాసరావు, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, అయిలయ్య, చకిలేల మణిరాజ్, పేర్ల జంపా, తూర్పాటి రవి, కర్నె నాగరాజు, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**FORMAT C-2**
(for political party to publish in website, newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name of Political Party** : **INDIAN NATIONAL CONGRESS**
**Name of Election** : **BYE-ELECTION TO LEGISLATIVE COUNCIL**
**Name of State/ UT** : **TELANGANA STATE**

| | | |
|---|---|---|
| 1. | Name of the Constituency | **Bye-Election to Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates Constituency to fill up the seat falling vacantdue to resignation of Dr. Palla Rajeshwar Reddy** |
| | Name of the candidate | **TEENMAARMALLANNA** |

4(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | IV ACMMLB Nagar,CC/10087/21, Stage: Summons | S.353, 506,186,147 r/w 149IPC |
| 2) | PS Medipally, LB Nagar (III MMLB Nagar)CC/ 10037/21 Summons | S.506, 353, 341 r/w 34IPC |
| 3) | P.S. MedipallySC/70244/21 InvestigationPending (ChargeSheet Not Filed) | S.506 IPC, 53(1), (r), (s),S.3(2)(Va)SC & ST Act |
| 4) | XVII ACM, NampallyCC/8267/20 Disposed | S.501(b), 505(2), 504 & 506IPC |
| 5) | XIV ACM, NampallyCC/7029/20 Examination | S.505(1)(b),505(2) IPC |
| 6) | Cyber,XIIACM,NampallyCC/8087/20 Examination | S.505(1)(C), 506, 188, 66CIT& S.54 DMAct |
| 7) | P.S. Jubilee Hons XVII ACMNampally CC/18257/ 20 Examination | S.505(1)(b)&188IPC, S.54 DMA |
| 8) | Armoor PS FIR/2020CC/90/21 Summons | S.153, 153(A), 504 &505(2) IPC |
| 9) | II AJCJKPHBCC/1583/20 Summons | S.504, 505(2), 153,153(A) |
| 10) | Cyber XII ACM NampallyCC/12517/21 Examination | S.469, 509,505(2) IPC |
| 11) | Cyber XII ACM NampallyCC/12270/21 Examination | S.504, 505(2), 505(1) (b)IPC |
| 12) | Cyber XII ACM NampallyCC/8477/21 Examination | S.505(2)&504 IPC |
| 13) | Cyber XII ACM NampallyCC/9374/21 Examination | S.505(1)(b)505(2),504,506&67 ITAct |
| 14) | JCJ, HuzurnagarCC/414/19 Summons | S.341,186 &188 IPC& S.30 PoliceAct |
| 15) | IX ACM NampallyCC/2418/19 Disposed | S.505(2) IPC |
| 16) | JCJ, NarayankhedCC/37/19 Disposed | S.504 & S.171(G) IPC |
| 17) | Spl.SC&ST, NalgondaSC&ST/148/22 Summons | S.504, 506 IPC S(3) ®(S),3(2)(Va) SC & ST Act 15 |
| 18) | NZB IV Town PS I Add JFCMNZB CC/242/22 ForTrial | S.420, 506, 386 r/w 120(b)(FIR 249/21) |
| 19) | Cyber XII Adl.NampallyCC/7664/22 Examination | S.188, 505(1) (B) IPC(FIR1177/20) |
| 20) | Cyber XII ACM NampallyCC/4130/23 Examination | S.469 & 505(2) IPC (FIR832/22) |
| 21) | Cyber XII ACM, NampallyCC/4132/23 Examination | S.504,505(1)(C),505(2)(FIR1547/22) |
| 22) | Cyber XII ACM, NampallyCC/4284/23 Examination | S.504, 505(2) (FIR270/23) |
| 23) | Cyber XII ACM, NampallyCC/9142/23 Examination | S.353,506IPC(FIR2041/22) |
| 24) | CC/1323/21 Disposed | |
| 25) | XII ACM, RajendranagarCC/1876/22 Summons | S.505(2), 507 r/w 120(B)(FIR364/21) |
| 26) | V Addl.MM, LB NagarCC/3536/22 Appof Accused | S.504, 506, 507, 109(FIR699/21) |
| 27) | P.S.Nallakunta,Hyd. 1482/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 28) | P.S.JubileehillsFIR.No.207/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.506 IPC |
| 29) | P.S.ChatrinakaFIR.No.429/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 30) | P.S.MeerchowkFIR.No.282/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 &S.505 IPC |
| 31) | P.S.GandhinagarFIR.No.176/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505(1) (C), 504, 506, 189 IPC |
| 32) | P.S.KachigudaFIR.No.274/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC |
| 33) | P.S.ChatrinakaFIR.No.268/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), S.505 (1) (C), 504, 506, 189 IPC |
| 34) | P.S.JawaharnagarFIR.No.283/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2),504 & 506 IPC |
| 35) | P.S.RGIA AirportFIR.No.251/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.503 IPC |
| 36) | P.S.ChilakalagudaFIR.No.197/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.386 r/w 306 IPC & 504 IPC |
| 37) | P.S.JagdhgiriguttaFIR.No.730/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.323, 341,506,120(B) r/w 34 IPC |
| 38) | P.S.CyberCrime,HydFIR.No.1323/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.506, 509,354 & 67IT Act. |
| 39) | P.S.ChilakalagudaFIR.No.471/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.417, 420, 465, 471, 468 IPC |
| 40) | P.S.JubileehillsFIR.No.330/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504, 505(1)(C), 505(2),506 IPC |
| 41) | P.S.JubileehillsFIR.No.343/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(C),506 IPC, S.54 DMA |
| 42) | P.S.NandipetFIR.No.78/20 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153,153(A), 504, 505 (2) IPC |
| 43) | P.S.MellacheruvuFIR.No.155/19 Investigation Pending(ChargeSheetNotfiled) | S.341,186 &188 IPC, S.30 of Police Act |
| 44) | P.S.MedipallyFIR.No.956/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504IPC |
| 45) | P.S.CyberCrime,HydFIR.No.777/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2)IPC |
| 46) | P.S.Cybercrime,HydFIR.No.832/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.469, 505(2)IPC |
| 47) | P.S.CyberCrime,HydFIR.No.864/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(b),505(2)IPC |
| 48) | P.S.HasanparthyFIR.No.165/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.188, 143,290,341 r/w 34 IPC |
| 49) | P.S.CyberCrime,HydFIR.No.553/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.469 &S.505(2) IPC |
| 50) | P.S.GhatkessarFIR.No.699/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504, 506, 507 r/w 34 IPC |
| 51) | P.S.CyberCrime,HydFIR.No.1966/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153 A, 505(1) (C), 504 IPC |
| 52) | P.S.CyberCrime,HydFIR.No.1547/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2), 504, 505(1) (C) IPC |
| 53) | P.S.CyberCrime,HydFIR.No.1428/21 Investigation Pending(ChargeSheetNotfiled) | S.67IT Act,505(2), 505(1) IPC |
| 54) | P.S.CyberCrime,HydFIR.No.2275/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.353,153(A),505(2), 505(1) IPC |
| 55) | P.S.Suryapet-II TownFIR.No.444/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153(A),505 IPC |
| 56) | P.S.VikarabadFIR.No.362/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153, 189,504,506 r/w 34 IPC |
| 57) | P.S.DichpallyFIR.No.266/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(1)(C),505(2),504,153,420 IPCSPA |
| 58) | P.S.CyberCrime,HydFIR.No.1556/22 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2) & 67 ITAct |
| 59) | P.S.CyberCrime,HydFIR.No.530/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505(2) 509 IPC |
| 60) | P.S.CyberCrime,HydFIR.No.270/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S. 504 &505(2) IPC |
| 61) | P.S.MedipallyFIR.No.294/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.148,307,342,506, 384,109 r/w 149 IPC |
| 62) | P.S.MedipallyFIR.No.299/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.363, 342, 392, 332, 307 r/w 34 IPCS.7 (1) ACCA |
| 63) | P.S.L.B.NagarFIR.No.484/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.509, S.505 (1) (C) IPC |
| 64) | P.S.ShamshabadFIR.No.165/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505 (1) (C), 505(2), 504, 509 IPC |
| 65) | P.S.RaidurgamFIR.No.281/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.505 (1) (b), 505 (2), 504, 509 IPC |
| 66) | P.S.MiryalagudaIITownFIR.No.89/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.504 & 505 (2) IPC |
| 67) | P.S.HusnabadFIR.No.11/23 Investigation Pending(ChargeSheetNotfiled) | S.153, 294 B r/w 134 IPC |

| Sl. No. | 5(B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|
| | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| | -NA- | -NA- | -NA- |

**T.KUMAR RAO**
Sr. Vice President
Authorized Signatory

# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

## పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీస్లైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగింది అని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు కు జాబితా కూడా సిద్ధం చేయడం జరుగుతుంది అని సిపి తెలిపారు.

# సకాలంలో ఏకరూప దుస్తువులు అందించాలి

## అదనపు కలెక్టర్ రాహుల్



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులు ఏకరూప దుస్తులు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2024–25 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా ఏకరూప దుస్తులు అందించాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు ఆర్థికంగా చేయూత అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల మహిళలతో కుట్టించడానికి అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సకాలంలో నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి పాఠశాలలకు చేరవేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్, డి.ఎం.సి. రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో మోహిని ఏకాదశి సందడి

**ప్రజాపక్షం/బాసర :** నిర్మల్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. మోహిని ఏకాదశి సందర్భంగా బాసరకు మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. సంవత్సర కాలంలో అన్ని పర్వదినాల్లో కన్నా ఏకాదశిని ఉత్తమమైన దినంగా మహారాష్ట్ర భక్తులు భావిస్తారు.ఉదయం పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి,ఒడ్డున ఉన్న సూరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి దర్శనానికి భక్తుల బారులు తీరారు.అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది.ఆలయ అధికారులు దగ్గర ఉండి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# దుబాయిలో మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన జగిత్యాల వాసి

## 'ట్రావెల్ బ్యాన్' బాధితుడికి అండగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఉపాధికోసం దుబాయి వెళ్లిన రాజేష్ అనే వ్యక్తి అక్కడి బ్యాంక్ మోసాలకు పాల్పడే ముఠా ఉచ్చులో చిక్కి పోలీసులు స్వంత గ్రామానికి రాకుండా (ట్రావెల్ బ్యాన్) ప్రయాణ నిషేధం విధించగా కుటుంబం ఆందోళన చెందుతోంది. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఎలాగైనా రక్షించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఈ విషయాన్ని జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) దృష్టికి తీసుకెళ్లారు. అలాగే తగిన సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్, ఢిల్లీలో గల విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయానికి ఈనెల18న వైర్‌లెస్ మెస్సేజ్ పంపించి రాజేష్ కుటుంబానికి జీవన్‌రెడ్డి అండగా నిలిచారు. కుటుంబ సభ్యులకథనం ప్రకారం...జగిత్యాల పట్టణం కటికెవాడకు చెందిన గొల్లపెల్లి రాజేష్ (39) అనే యువకుడు బతుకుదెరువు కోసం గత డిసెంబర్‌లో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్ళాడు. ఒక ముఠా మోసపూరిత మాటలు నమ్మి అక్కడ కేసులో ఇరుక్కుపోయారని తెలిపారు. బ్యాంకుల ద్వారా అప్పు తీసుకుని ఏదైనా బిజినెస్ చేయొచ్చని ఒక ముఠా రాజేష్‌ను నమ్మించి అతనితో 6 బ్యాంకుల్లో ఖాతాలను తీయించి డెబిట్ కార్డులు, చెక్ బుక్కులు తీసుకున్నారని తెలిపారు. అయితే బ్యాంకు ఖాతాలు అనుమానాస్పదంగా ఉన్నాయని దర్యాప్తు కోసం దుబాయిలోని ఆల్ బరసహ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు పూర్తయ్యేవరకు దుబాయి దాటి వెళ్లకుండా రాజేష్‌పై 'ట్రావెల్ బ్యాన్' విధించారని కుటుంబ సభ్యులు వివరించారు. అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూనే రక్షించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం

## ఎస్‌పి అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా మీ ప్రమేయం లేకుండా వచ్చిన ఒటిపి నెంబర్ ఇతరులకు చెప్పవద్దని, ఇతర బ్యాంకు వివరాలు చెప్పవద్దని, ఆన్లైన్లో కస్టమర్ కేర్ నెంబర్లు సెర్చ్ చేయవద్దని, ప్రజలు ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని జిల్లా ఎస్‌పి సుచించారు. వారం రోజుల వ్యవదిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు, సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టైలరింగ్ చేస్తూ ఉన్న ఒక బాధితునికి ఆర్మీ నుంచి ఆఫీసర్స్ మాట్లాడుతున్నామని చెప్పి ఫ్రాడ్ కాల్ చేసి డ్రెస్సెస్ స్టిచ్చింగ్ చేయాలి మాకు ఆర్మీ డ్రెస్సెస్ అని చెప్పగా బాధితులు నమ్మారు తర్వాత అమౌంట్ సెండ్ చేస్తాము అని చెప్పి గూగుల్ పే ఫోన్ పే ద్వారా వాళ్లు అమౌంట్ పంపుతున్నట్టుగా నమ్మించి పిన్ని ఎంటర్ చేస్తే మీకు అమౌంట్ వస్తాయని చెప్పగా బాధితుడు పిన్ ఎంటర్ చేయగా 25,000/ రూపాయలు నష్టపోయారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్విక్ యాప్ అని లోన్ యాప్ ద్వారా 3000 రూపాయలు లోన్ తీసుకోని దానిని చెల్లించిన కూడా ఇంకా ఇంకా డబ్బులు పంపించవలసిందిగా లేకపోతే తన మార్ఫుడ్ ఫోటోస్ ని సోషల్ మీడియాలో వాళ్ళ కాంటాక్ట్స్ కి పంపిస్తామని బెదిరింపులకు పాల్పడగా బాధితులు 15,000/ రూపాయలను పంపించడం జరిగింది. ఇంకా అమౌంట్ పం పించమని అడగగా సైబర్ క్రైమ్ కి రిపోర్ట్ జరిగింది. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి తెలియకుండా ఏదో ఒక ఫ్రాడ్ లింక్ క్లిక్ చేయడం వలన అతని ఫోన్లో ఒక ఏపీకే ఇన్స్టాల్ కావడం జరిగింది. తర్వాత తన ఫోన్ హ్యాక్ అయి తనకు తెలియకుండానే 50,000/ రూపాయలను నష్టపోయారు. సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలి. లేదు www.cybercrime.gov.in వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలి.

# హరిత నిర్మాణాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

హరిత నిర్మాణం ఓ విధానంగా మారాలి

సగటు మనిషి కొనుగోలు చేసే విధంగా

గృహ నిర్మాణాలు ఉండాలి

పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామం

రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంతో తెలంగాణ

పట్టణ రాష్ట్రంగా రూపుదిద్దుకుంటుంది

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పర్యావరణాన్ని కాపాడే విధంగా భవన నిర్మాణాలు తెలంగాణ రాష్ట్రంలో ఓ జీవన విధానం మారాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో బిల్డర్లు కూడా భాగస్వాములేనని, గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను అందరం కలిసి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. హైదరాబాద్ మాదాపూర్ హైటెక్స్‌లో ఆదివారం గ్రీన్ ప్రాపర్టీ షో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క ప్రసంగిస్తూ ఆకుపచ్చ జీవనం మనకు ఓ విధానంగా మారాలని, పచ్చని వారసత్వాన్ని మన తర్వాత తరాలకు అందించాలన్నారు. 50 శాతం నీరు, 40 శాతం విద్యుత్తు ఆదా చేసే రీతిలో నిర్మించే గ్రీన్ బిల్డింగ్స్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. సగటు మానవుడు కొనుగోలు చేసే విధంగా గ్రీన్ బిల్డింగ్స్ నిర్మాణాలు ఉండాలని డిప్యూటీ సిఎం బిల్డర్లను కోరారు. హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు స్వర్గధామం అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, కావలసినంత భూమి, శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే తెలంగాణ రాష్ట్రం పట్టణ రాష్ట్రంగా రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్ర 1.46బిలియన్ చదరపు అడుగుల మేరకు నిర్మాణం జరగడం, 2.50 లక్షల రెసిడెన్షియల్ యూనిట్లను గ్రీన్‌గా మార్చడం అదే సందర్భంలో ఐజిబిసి గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికెట్‌ను స్వీకరించడం ఓ పెద్ద ముందడుగు అని భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ, పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడానికి వీలుగా పటిష్టమైన మౌలిక సదుపాయాలను నిర్మించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెడుతోందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రీన్, నెట్ జీరో కాన్సెప్ట్‌లను సులభతరం చేయడంలో ప్రభుత్వానికి సహకరించాలని సిఐఐ, ఐజిబిసిని కోరారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో 50 శాతం జనాభా పట్టణ ప్రాంతాల్లో నమోదు కానుందని, హైదరాబాదును విశ్వ నగరంగా నిలబెట్టడానికి అన్ని రకాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు. నగరం నలుమూలల మెట్రో రైలును విస్తరించి ఆలోచనలో ఉన్నామని, తమది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఏ రంగంలోనైనా పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు.



## ఎఐటియుసిలో చేరికలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఫిట్ సెక్రటరీ పి.శ్రీనివాస్ అధ్యక్షతన కేటీకే 6ఇంక్లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో హెడ్ ఓవర్ మెన్ మనోజ్ కుమార్ ఎఐటియుసిలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. వారితో పాటు పి.వెంకటేష్, మొండయ్య శ్రీనివాస్, సిహెచ్ కృష్ణప్రసాద్, పి.నాగరాజు, కే.స్వామి, ఎస్.రాజబాబు, జి.నరేందర్‌చారి, శ్రావణ్ రవీందర్‌రెడ్డి, ఎస్.సాయి కృష్ణ, ఏ.సాయికుమార్, డి.నవీన్, బిపి సూర్య, రెడ్డిరాజు, ఎన్.శరత్‌చంద్ర, ఎస్.శ్రీనాథ్, ఎం.అనేష్, శివ, జె.ప్రసాద్, మొగిలి శ్రీనివాస్, నాగరాజు, అజయ్ వర్మ, శ్రీకాంత్‌తో పాటు 30 మంది కార్మికులు ఎఐటియుసిలో చేరారు. కార్యక్రమంలో ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తోట రామచందర్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, ఆఫీస్ పాషా, బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమౌళి, ఎస్.కృష్ణమూర్తి, కరీముల్లా, ఎల్.శంకర్, ఎం.సత్యనారాయణ, ఈ.రాంబాబు, ఎం.సిద్దయ్య, పి.బ్రహ్మచారి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల కబ్జా అడ్డుకోండి

సిపిఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వేణు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రభుత్వ భూముల కబ్జాను అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిపిఐ కార్మిక భవన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలోని సర్వే నంబరు 1581లో రెండు ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. దీని విలువ సుమారు రూ?25 కోట్ల పైగానే ఉంటుంది. కాగా మున్సిపల్ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్‌కు కూత వేటు దూరంలోనే ఈ ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటిని ఒక బడా నాయకుడు కబ్జా చేస్తూ ఆ భూమిలో రోడ్లు పోసి మొరంతోటి రోడ్లు పోసి అమ్మటానికి ప్రయత్నం చేస్తుంటే. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకుంటున్నదే తప్పా ఆ కబ్జాదారుడిపై కేసులు పెట్టలేదన్నారు. అధికారులు పట్టించుకోవడంపై ఈ భూమి కబ్జాలలో వారి పాత్ర ఉందేమో అని అనుమానాలు వ్యక్తం మవుతున్నాయన్నారు. పేదలు గజం భూమి ఆక్రమణ చేసుకొని గుడిసెలు వేసుకుంటే జైల్లో పెట్టి హింసించే పాలకులు, బడా నాయకుల కబ్జాలను ఎందుకు చూడలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం కబ్జాకు గురైన భూమిని పరిశీలించాలని, హద్దులు పెట్టి భూములను స్వాధీనం చేసుకోకపోతే, సిపిఐ ఆధ్వర్యంలో పేదలను సమీకరించి గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

విజయ సారధిరెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ప్రోత్సాహంతో మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ క్యాంపులో క్రికెట్ మ్యాచ్‌లు చేపడుతున్నట్లు అసోసియేషన్ ఇన్‌చార్జి బి.అజయ్‌సారధి రెడ్డి తెలిపారు. రెండు రోజులుగా శనగపురం రోడ్డులోని క్రీడామైధానంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించి ఔత్సాహిక క్రికెట్ క్రీడాకారులకు అన్ని విధాలుగా క్రీడా మెళకువలు నేర్పిచండంతో పాటు మ్యాచ్‌లు ఆడించి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ మ్యాచ్‌ల ద్వారా క్రీడాకారుల్లో దాగిన క్రీడా ప్రతిభను చాటుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు తమలో దాగిన క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతాయని వెల్లడించారు. దాదాపు 150 మంది క్రీడాకారులు ఈ క్యాంపు ద్వారా తమ క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి రెడ్డి, బాద్యులు మెతుకు కుమార్, తోట విజయ్, రావుల నవీన్ రెడ్డి, అయిలి సంతోష్, సింగం విష్ణు, గుడిబోయిన మాధవ్, అనిల్, శ్రీనివాస్, అంజి, క్రీడాకారులు, వారి పేరెంట్స్ పాల్గొన్నారు.

## 40 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** 40వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం భువనగిరి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామంలో 1986—2004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ముచ్చటగా సాగింది. 40 వసంతాల క్రితం విడిపోయి మళ్ళీ కలసిన ఆస్నేహితులు ఆనందం అనే జడివానలో తడిసి మద్దయ్యారు. 1992—93 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని సత్యవతి మృతి చెందడంతో పూర్వ విద్యార్థులు రెండు లక్షల రూపాయలను ఆమె కుటుంబానికి అందజేశారు. సత్యవతి పిల్లలను ఉచితంగా చదివించడం తోపాటు పూర్తి బాధ్యతలు ఓల్ స్టూడెంట్ అసోసియేషన్ తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ .సలీం, ఉపాధ్యాయులు విద్యాసాగర్ రావు పి మల్లేశం బాల్ రెడ్డి పూర్వ విద్యార్థులు నాగరాజు, పక్కీర్ కొండల్‌రెడ్డి, కర్రె శ్రీశైలం, సిహెచ్ శ్రీహరి, మాదిరే మల్లేశం, బోయిని మల్లేశం, బోయిన చందు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే లక్ష్యం

నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వారిపై చర్యలు

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/ఆలేరు :** రైతన్నల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణంలో నకిలీ విత్తనాలు, ఎరువుల అమ్మకాన్ని అరికట్టాలని ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు నాటేసమయం వచ్చిందని, ప్రతి రైతన్న కూడా నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. నకిలీ విత్తనాలకు తావు ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. రైతులందరూ ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా విత్తనాలు వాడాలని గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడ నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మడానికి వీలు లేకుండా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. సబ్సిడీ మీద రైతులందరికీ విత్తనాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని సబ్సిడీ మీద విత్తనాలల్లో నువ్వులు ఆముదాలు మొక్కజొన్నలు కందులు సబ్సిడీ మీద రైతులకు అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. రైతన్నల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, గుట్ట ఎంపీపీ శ్రీశైలం, యువజన విభాగం మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, సుంకరి విక్రమ్, పర్రే రమేష్, జట్ట సిద్ధులు, తుంగ కుమార్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే

ప్రజా సంక్షేమం కోసం నిరంతర పోరాటం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

పార్టీలో పలువురు చేరిక

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడేది నిస్వార్థంతో ప్రజల కోసం పని చేసేది ఎర్ర జెండా మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా నీడలో బహుముఖ పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలుకు పోరాడాలని ఆయన కోరారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మి దేవిపల్లి మండలం రేగళ్ల ఉమ్మడి గ్రామ పంచాయితీ పరిధిలో పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని ఆయన తెలిపారు. కేంద్రంలో బిజెపి అత్యంత ప్రమాదకరంగా వ్యవహరిస్తూ దేశానికే ముప్పు తెచ్చి పెడుతుందని ఆయన ఆరోపించారు. అధికారం కోసం మోడీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అసంబద్ధ ఆరోపణలు చేస్తూ ప్రజలను వంచించే ప్రయత్నంలో ఉన్నారని సాంబశివరావు తెలిపారు. సమాజాన్ని చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని ఆయన కోరారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్మి దేవి పల్లి మండలంలో సిపిఐ సత్తా చాటాలని అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారిని కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాంబాబు ఆధ్వర్యంలో రేగళ్ల ఉమ్మడి గ్రామ పంచాయితీకి చెందిన మలకం కృష్ణయ్య, రాంబాబు, శ్రావణ్‌కుమార్, కళ్యాణ్, వినోద్,



బిక్షపతి, ముక్కెర లక్ష్మయ్య, అశోక్, బొమ్మ ప్రసాద్, యాకూబ్, రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సిపిఐ చేరారు.

## ప్రజా, కార్మిక శ్రేయస్సుకు శ్రమించిన బందెల నర్సయ్య




**కొత్తగూడెం :** పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, కార్మికవర్గ శ్రేయస్సు కోసం తుదిశ్వాస వరకు శ్రమించిన బందెల నర్సయ్య అన్నివర్గాలకు ఆత్మీయ నేతగా చిరస్థాయిగా నిలిచిపోతాడని, ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వర్కర్స్ యూనియన్ సీనియర్ నేత బందెల నర్సయ్య సంతాప సభ ఆయన స్వగృహం రుద్రంపూర్‌లో ఆదివారం జరిగింది. సిపిఐ నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు బందెల చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ సిపిఐ, ప్రజా సంఘాల భాద్యుడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారించిన ఘనత బందెలకు దక్కుతుందన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని నేటితరం నాయకులు, కార్యకర్తలు పార్టీని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా మాట్లాడుతూ పార్టీ, ప్రజాసంఘాల్లో నాయకుడిగా కొనసాగుతూ నిస్వార్థంగా సేవలందించారని, నిరాడంబరుడుగా నర్సయ్య జీవితం ఆదర్శమన్నారు. సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్‌కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కె.సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, మున్నా లక్ష్మి కుమారి, నరాటి ప్రసాద్, డి.శంకర్, రామాంజనేయులు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మారుపాక అనీల్, ఏసురత్నం, లక్ష్మణ్, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్‌రావు, జి.వీరస్వామి, కె.జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ఫహీమ్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపులో కమ్యూనిస్టుల సహకారం మరువలేనిది

రాజకీయాలకతీతంతంగా ప్రజలందరికీ లబ్ధి

మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నా గెలుపులో కమ్యూనిస్టుల సహకారం మరువలేనిదని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి(మారెమ్మతల్లిగుడి), పల్లెగూడెం, పోలెపల్లి, గోళ్ళపాడు, తీర్థాల, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, మంగళగూడెం, గుండాల తండా, తనగంపాడు, గూడూరుపాడు, యం.వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, కస్నాతండా, రేగులతండా, ఆరెకోడుతండా, చింతపల్లి, ఆరెకోడు, ముత్తగూడెం గ్రామాలలో ప్రజలచెంతకే మీశీనన్న కార్యక్రమం పేరుతో విస్తృతస్థాయిలో పర్యటించారు. తొలుత మారెమ్మగుడిలో ప్రత్యేక పూజలు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేను ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్న పాలేరు ప్రజలకు సేవ చేయాలనే ఇక్కడికి వచ్చానన్నారు. కానీ నేను ఊహించిన దాని కంటే ఎక్కువగా ప్రజలు ప్రేమ, అభిమానాలు చూపించి 50వేల పైచిలుక మెజార్టీని ఇచ్చి ఆశీర్వదించడంతో మంత్రిని అయ్యానన్నారు. ఈ గెలుపులో కమ్యూనిస్టు సోదరులు అహర్నిషలు కృషి చేశారని, తప్పకుండా వారికి తాను అండగా ఉంటానన్నారు. ఈ సారి పాలేరునియోజకవర్గంలో నేను ప్రచారం చేయకుండానే ప్రజలు నన్ను గెలిపించేలా అభివృద్ధి చేయడంతో పాటు, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. తాను ప్రజల మనిషినని ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని అన్నారు. వరుసగా అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాలలో పర్యటన చేపట్టడం ఆలస్యమైందన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని అన్నారు. శీనన్నా అని



పిలిస్తే నేనున్నా అంటూ...అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటీని పరిష్కరించడం జరగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని వర్గాలను కలుపుకుపోతూ ఇందిరమ్మ కమిటీలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ఎడ్లపల్లి శంకరయ్య, పగీళ్ల వీరభద్రం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్‌పాషా, పాలేరునియోజకవర్గ నాయకులు లింగా వెంకట్‌నారాయణ, ఎంపిటీసీలు కొమరబత్తిని అన్నమ్మ, బానోత్ రామ్మూర్తి, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు కొనకటి కృష్ణరెడ్డి, పాసంగుల చంద్రరావు, ఏలూరి భాస్కర్‌రావు, స్టేట్ క్యాంపెన్ కమిటి కన్వీనర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, బైరు హరినాథ్‌బాబు, కొప్పుల ఆంజనేయులు, అంబటి సుబ్బారావు, మద్ది కిషోర్‌రెడ్డి, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, తోట వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్, కళ్లెం వెంకట్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి, మొక్క శేఖర్‌గౌడ్, కన్నేటి వెంకన్న, వీరెల్లి అప్పారావు, బోడ వెంకన్న, షాబాద్ మాధవరెడ్డి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, వెంపటి వెంకన్న, కొప్పుల ఆంజనేయులు, బ్రహ్మానందరెడ్డి, ప్రతాపనేని రఘు, ముత్యం చిన్న కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పట్టాలివ్వాలి : సిపిఐ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** హన్మాపురంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామ సర్వేనెంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి 150 గజాల చొప్పున ఇంటి నివేశన స్థలం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ గ్రామంలో చాలామంది ఇల్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కలిసి ఉండటంతో అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు పట్టాలు ఇచ్చి కొత్త ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వెంటనే రెవెన్యూ అధికారులు హద్దుబందులు ఏర్పాటు చేసి గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి 150 గజాల చొప్పున ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆలస్యం చేస్తే ఇచ్చేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగపురి యాదగిరి, రామగౌని ప్రవీణ్ కుమార్, కోట శంకర్, మల్లమ్మ, సుస్మిత, పైళ్ల రవీందర్ రెడ్డి, కందుల లక్ష్మి, మిర్యాల నాగమణి, ఎరబోయిన కవిత, ముదుగుల ఉప్పలయ్య, అబ్బయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## రేపు చలో బస్‌భవన్

టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌టిసి కార్మికుల హక్కులు కాపాడడానికి మే 21న చలో బస్ భవన్ నిర్వహిస్తున్నట్లు టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్.బాబు, జనరల్ సెక్రటరీ పద్మాకర్‌లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక వర్గం 8 గంటల పనిదినాలు కావాలని పోరాటం చేస్తూ సాధించుకున్న హక్కును నేటి యాజమాన్యాలు తుంగలో తొక్కి కార్మిక వర్గానికి 12 నుండి 14 గంటలు నిర్విరామంగా పని చేయించుకుంటున్నాయన్నారు. తెలంగాణ ఆర్‌టిసిలోనూ కార్మికుల సమస్యలు అన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2013కు సంబంధించిన వేతన సవరణ బాండ్ బకాయిలను అన్ని కేటగిరీలకు విడుదల చేయాలన్నారు. ఆర్‌టిసి యాజమాన్యం ఒక డ్రైవర్ కేటగిరీకి విడుదల చేసి మిగతా కేటగిరీలపై వివక్ష చూపటం అన్యాయం అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులకూ వేతనాలు ఒకటో తేదీన ఇవ్వాలని ఒప్పందం ఉన్నా వారి ఇష్టారీతిగా జీతాలు ఆలస్యంగా విడుదల చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకానికి సంబంధించి సబ్సిడీలు సంస్థకు పూర్తిగా అందించక పోవడం వల్ల సంస్థ నష్టాలు బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం అన్నీతామే అయి 21 శాతంతో వేతన సవరణ చేసి అలవెన్స్‌లు గాలికి వదిలేశారని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 21న నిర్వహిస్తున్న చలో బస్ భవన్‌ను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండవ పిఆర్‌సి

ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్ వినతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండవ పిఆర్‌సిని అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపం గా మారిన 317 జిఒపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణ యం తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని ఎస్‌టియు భవన్‌లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి.రవి అధ్యక్షతన ఎస్‌టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందపర్చినట్టు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టెట్‌కు ఎన్‌సిటిఇ సానుకూలత వ్యక్తమవ్వడంతో ఎస్‌జిటిలకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ హైకోర్టు కూడా ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో వెంటనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ నిబంధనలు లేక, పర్యవేక్షణాధికారి పోస్టులు భర్తీ కాకపోవడంతో విద్యాశాఖలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు సంబంధించి నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం రెండు డిఓలు వెంటనే విడుదల




చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో అన్నిప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, అన్ని రకాల గురుకుల, ఆశ్రమ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ట్రెజరీ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, వారికి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని సదానందంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, సంఘ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ ఎల్‌ఎం ప్రసాద్, నాయకులు జుట్టు గజేందర్, ఎం. రంగారావు, శ్రీధర్‌రావు, పోల్‌రెడ్డి ఆర్.సుధాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాతంగి శంకర్, బి.రవీంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శీతల్ చౌహాన్, ప్రేమ్ కుమార్‌లతోపాటు 33జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com